# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 27, నవంబర్ 2023 | 16 పేజీలు





## ధరణి తీసేస్తే రైతుల భూములు

# గోల్‌మాల్

**భూ మోసాల నుండి విముక్తికై ధరణి**

**కాంగ్రెస్ పెట్టేది భూమాత కాదు భూమేత**

**తెలంగాణ కోసం పుట్టింది బిఆర్ఎస్ పార్టీ**

**ఓటు వజ్రాయుధం - గుడ్డిగా ఓట్లు వేయవద్దు**

**జగిత్యాల ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసిఆర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణలో రైతు రాజ్యం నడుస్తుందని భూ మోసాల నుండి విముక్తి కోసమే ధరణి ఏర్పాటు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల గీతా విద్యాలయం గ్రౌండ్‌లో ఆదివారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా ప్రజాఆశీర్వాద సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా సిఎం కేసిఆర్ పాల్గొని మాట్లాడారు. జగిత్యాల ఉద్యమాల గడ్డ అని ఇక్కడ చైతన్యవంతులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. భారతదేశ రాజకీయాలలో పరిపక్వత లేదని ఎన్నికల్లో అబద్దాలు, మోసాలు చేయడం సరికాదని దేశంలో మార్పు రావాలని పేర్కొన్నారు. 2లో...

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసంలో

# పెద్ద పాము మింగినట్లే




**నా పెళ్లి వేములవాడ గుడిలోనే అయింది**

**చావు నోట్లో తల పెట్టి దీక్ష చేస్తే తెలంగాణ వచ్చింది**

**కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తారట**

**ఇందిరమ్మ రాజ్యం అంటే అన్ని ఆకలి కేకలే**

**కాంగ్రెస్ అభ్యర్థి ఏడ్చిండు అని ఓట్లు వేస్తే తరువాత మనం ఏడవాలి**

**వేములవాడ ప్రజాఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్**

2 లో..

వేములవాడ, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. వేములవాడ పట్టణంలో ఆదివారం ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిణతి చెందిన చోట అద్భుత ఫలితాలు ఉంటాయని అన్నారు. ఎన్నికల ఫలితాల తరువాత అసలు కథ మొదలవుతుందని తెలిపారు.

## ఎన్నికల విధి నిర్వహణలో

# అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్**



2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి నాయక్ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, సిఎస్.శ్రీధర్, పోలీస్ పరిశీలకులు కె.కిషోర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లు ఆశిష్ యాదవ్, సునీల్, శ్రీవాత్సవ్‌లతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

## 29వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా చూడాలి

**జిల్లాలో ఓటర్లందరికి సమాచారం స్లిప్‌ల పంపిణీ పూర్తి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



2 లో..

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 26, ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరు ఈ నెల 29 తేదీలోగా వినియోగించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు, డిస్ట్రిబ్యూషన్‌కు కావాల్సిన బస్సులు, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశం నిర్వహించారు.

# ధరణి తీసేస్తే రైతుల భూములు గోల్‌మాల్





మొదటి పేజీ తురువాయి..

ఎన్నికలు వచ్చినప్పుడు ఆగం ఆగం కావద్దని ఓట్లు ఎవరికి వెయ్యాలో అభ్యర్థులను పార్టీని చూసి ఓటు వేయాలని అన్నారు. గ్రామాల్లో చర్చపెట్టి పనిచేసే నాయకులకే ఓట్లు వేయాలన్నారు. జగిత్యాలలో వైద్యులు సంజయ్‌కుమార్‌ను బిఆర్ఎస్ తరపున నిలబెట్టాలని నియోజకవర్గ ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలన్నారు. గ్రామాల్లో బస్తీలలో చర్చ జరగాలని తెలంగాణ కోసం పుట్టిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు.50 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలించిందని పది సంవత్సరాలు మాత్రమే టిఆర్ఎస్ పరిపాలించి ఎంతో అభివృద్ధి చేశామన్నారు.గతంలో హైదరాబాద్‌లో రైతులపై కాల్పులు,బందులు ఖర్చులు ఎన్నో జరిగాయని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పాటు కోసం 58 ఏళ్ల పోరాడమని 2001లో ఉద్యమం మొదలుపెట్టి కాంగ్రెస్‌తోని పొత్తు పెట్టుకుంటే అధికారం వచ్చిన కూడా తెలంగాణ ఏర్పాటు చేయలేదని మళ్లీ ఉద్యమాలు చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామన్నారు.కాంగ్రెస్‌పార్టీకి బాధ్యత ఉంటే తెలంగాణ ఎప్పుడు వచ్చేదని కాంగ్రెస్ హాయంలో వరద కాలువలకు రైతులను మోటార్లు పెట్టుకొని ఇవ్వలేదని,తూముల నుండి నీళ్లు రానివ్వలేదని,అలా పెట్టుకుంటే రైతులపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని పేర్కొన్నారు.కత్తి ఆంధ్ర అయితే రైతులను పొడిచేవారు తెలంగాణ కాంగ్రెస్ వాదులని అని ఆకాశవాదం తప్ప ఆరాటం ఏ మాత్రం లేదని ఆంధ్రప్రదేశ్ చివరి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణకు ఏ మాత్రం మద్దతు తెలుపలేదన్నారు. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో రక్తపాతం ఎమర్జెన్సీ దాడులు తప్ప వేరే లేదన్నారు.గతంలో 400 మంది మృతి చెందిన విషయం తెలిసిందేనని ఆలోచించి ఓటు వేయాలన్నారు.గత ప్రభుత్వాలు 200 ఫించన్ ఇస్తే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆలోచించి అంగవైకల్యం చెందిన వారికి వెయ్యి రూపాయల నుండి రెండు వేల పెన్షన్ ఇప్పించామని ఇప్పుడు 5 వేల పించన్ ఇస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్,పుట్టిన బిడ్డకు రూ.12 వేలు నుండి 13 వేలు,రైతుల వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చామని వరద కాలువలలో నీరు పెట్టుకోవడానికి మోటార్లకు పర్మిషన్ ఇచ్చామని నీళ్ల పన్ను వసూలు చేయని రాష్ట్రం ఒక తెలంగాణనేనని పేర్కొన్నారు.రైతుబంధు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదని రైతు భీమా ఏర్పాటు చేసి మృతి చెందిన రైతులకు 5 లక్షలు అందజేస్తున్నామన్నారు.రైతు ధాన్యానికి మద్దతు ధరతో కొంటున్నామని,వడ్లు రాసులు రాసులుగా పోసి ఉన్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు రైతుబంధు ఎందుకని అనడం సరికాదని త్వరలో రైతుబంధు ఎకరాకు రూ.16 వేలు ఇస్తామని పేర్కొన్నారు.పిసిసి అధ్యక్షుడు రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని మూడు గంటలే సరిపోతుందని అన్నారని,రైతులు 10 హెచ్‌పి మోటార్లు పెట్టుకోవాలని అనడం సరికాదని పేర్కొన్నారు.రాహుల్‌గాంధీ ధరణి వద్దంటున్నాడని రాహుల్‌కు ఎద్దు తెలువదు వ్యవసాయం తెలియదని కాంగ్రెస్ వాళ్లు ధరణి బదులు,భూమాత పెడతామంటున్నారని అది భూమాత కాదు భూమేత అవుతుందని పేర్కొన్నారు.ధరణి తీసేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని రైతుబంధు డబ్బులు వేయరాదని వీఆర్వో వ్యవస్థ వస్తుందని కౌలుదారులు రైతులు మధ్య ఘర్షణలు మొదలవుతాయని పేర్కొన్నారు.మోసాల నుండి విముక్తికే ధరణి ఏర్పాటు చేసామన్నారు.ఓటు తలరాతను మారుస్తుందని ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరు అవుతారని 12 మంది ఉన్నారని కొత్త పథకాలు తీసుకోవచ్చు ఇబ్బందులు పెడతారని జీవన్‌రెడ్డి ఏమి చేయలేడని పేర్కొన్నారు.జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేస్తానని జగిత్యాలను కరీంనగర్ వలె అభివృద్ధి చేస్తానని,రాష్ట్రంలో టిఆర్ఎస్ గాలి ఎక్కువగా ఉన్నదని నేను మాట్లాడేది 100 శాతం వాస్తవమని పేర్కొన్నారు.పల్లెలలో పల్లె దవాఖానాలు బస్తీలలో బస్తీ దావఖానాలు హైదరాబాద్‌లో హాస్పిటల్ హెల్త్ పరంగా ఎంతో అభివృద్ధి చేశామని రాష్ట్రంలో గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థులు ఉన్నత చదువులు ఎంబిబిఎస్ ఇంజనీరింగ్లు చదువుతున్నారని తెలంగాణలో ఇంకా సాధించుకునేది ఎంతో ఉన్నది అన్నారు.కేరళ రాష్ట్రంవెల అభివృద్ధి జరగాలని నాకు పదవి ముఖ్యం కాదని తెలంగాణ అభివృద్ధి చేయడమే ముఖ్యమని మళ్లీ బిఆర్ఎస్ గెలిపిస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు.అంతకుముందు ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మూడోసారి ముఖ్యమంత్రిగా సిఎం కెసిఆర్‌ను చేయాలని పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్‌కి ఓటు వేయాలని ఆ ఓటు నాకు వేసి నట్టేనని పేర్కొన్నారు.మాజీ మంత్రి రాజేశంగౌడ్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని,మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి పనులు ముందుకు సాగుతానని సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇంకా ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలు మొదటిసారి నన్ను ఓడించిన ప్రజలతో మమేకమై ఉన్నానని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించారని 5 సంవత్సరాలు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేశానని అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా ముందుండి సమస్యలు పరిష్కరించాలని మరోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నాకు మద్దతు తెలిపి ఓటువేసి నన్ను గెలిపించాలని పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపి దామోదర్‌రావు,ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీమంత్రి రాజేశంగౌడ్,జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ డాక్టర్.చంద్రశేఖర్‌గౌడ్, మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధి నిర్వహణలో
# అప్రమత్తంగా ఉండాలి



మొదటి పేజీ తురువాయి..

ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందించాలని, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎన్నికల విధులలో కేంద్ర బలగాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశం డిసిపి ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, రిటర్నింగ్ అధికారులు మధు మోహన్, వి.హనుమ నాయక్, జడ్పి సీఈవో శ్రీనివాస్, డిపిఓ చంద్రమౌళి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిసిఓ శ్రీమాల, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, డిటి.ప్రవీణ్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులున్నారు.

# అభ్యర్థుల వ్యయ వివరాల పరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఎన్నికలలో పోటి చేస్తున్న అభ్యర్థులు చేస్తున్న వ్యయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గావాండే వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులకు సూచించారు. హన్మకొండ జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంల పరకాలలోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను ఆదివారం ఆయన సందర్శించారు. వరంగల్ పశ్చిమ పరకాల నియోజకవర్గాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యవయ వివరాల రికార్డులను ఎన్నికల వ్యవయ పరిశీలకులు రాహుల్‌పంజాబ్రావ్‌గావాండే తనిఖీ చేశారు. వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయాన్ని ఎప్పటికప్పుడు లెక్కింపు చేయాలన్నారు.



# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసంలో పెద్ద పాము మింగినట్లే

మొదటి పేజీ తురువాయి..

వేములవాడ రాజరాజేశ్వరుని గడ్డ అని కొనియాడారు. స్వామివారికి శిరస్సు వంచి నమస్కరించారు. నా పెళ్లి కూడా వేములవాడ రాజన్న గుడిలోనే జరిగిందని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు నీతి వంతుడు, సౌమ్యుడు అని, ఆయనపై ఉన్న దిక్కుమాలిన కేసు వివాదం వల్లే ఇక్కడ అభ్యర్థిని మార్చే పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆగమాగం అని మాట్లాడారు. 2004లో తెలంగాణ ఇస్తానని కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. చావు నోట్లో తల పెట్టి దీక్ష చేస్తేనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రంలో తాగు, సాగునీరుకు గోస ఉండేదని, రాష్ట్రమంతా కరెంట్ కొరత ఉండి అధికారంలో ఉండేదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కష్టాలను అధిగమించామని అన్నారు. ఈ సారి గెలిచిన తరువాత పెన్షన్ 5016కు పెంచుతామని అన్నారు. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తానని కాంగ్రెస్ నేతలు అనడం సిగ్గుగా ఉందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీరామారావు పార్టీ పెట్టే వాడా అని ప్రశ్నించారు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో అన్ని ఆకలి కేకలే మిగిలాయని అన్నారు. వ్యవసాయాన్ని స్థిరీకరణ చేసేందుకు ప్రణాళికలు రచించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏడ్చిండని ఓటు వేస్తే తరువాత మనం ఏడవాల్సిన పరిస్థితి ఉంటదని అన్నారు. ఎన్నికలు దగ్గరకు రాగానే అన్ని పార్టలు ఆగమాగం చస్తాయని, చెప్పుడు మాటలు నమ్మకుండా సొంతంగా ఆలోచించి, కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. మీ ఓటు ఐదు సంవత్సరాల వేములవాడ భవిష్యత్‌ను నిర్ణయించేదని చెప్పారు. వేములవాడ అభివృద్ధిపై మంచి ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. బద్ధి పోచమ్మ ఆలయం చుట్టూ ఎకరం భూమిని 19 కోట్లతో కొనుగోలు చేశామని తెలిపారు. వేములవాడ చుట్టూ రింగ్ రోడ్డు వేశామని అన్నారు. అభివృద్ధి విషయంలో అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్‌కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంటుందని అన్నారు. ధరణి వెబ్‌సైట్‌తో రైతులకు భూమాతను కట్టబెట్టామని అన్నారు. ధరణిని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే అని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చినాక ఐదు గంటల కరెంట్ ఇస్తారట... ఇప్పుడు తెలంగాణలో 24గంటల కరెంట్ వస్తుందని అన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతు బంధు దుబారా అని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. అలాంటి వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి రైతులను 10 హెచ్‌పి మోటర్లను పెట్టుకోమని చెబుతున్నాడని, రైతులపై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అదో గతే అని అన్నారు. వేములవాడ మూలవాగు చుట్టూ అభివృద్ధి జరుగుతుందని, బ్రహ్మాండంగా కాలేజీలు కటేజీలు కట్టుకొని వేములవాడను రతనాల వేములవాడగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. లక్ష్మినర్సింహా రావును గెలిపిస్తే రైతు బంధు 16వేలు చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ సర్కారేనని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రైతు బంధు, రైతు బీమా, 24గంటల కరెంట్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. మాత శిశు మరణాలు తగ్గాయని, ప్రభుత్వ దావఖానాల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని అన్నారు. ఓటు వేసేటప్పుడు ఆగమాగం కాకుండా ఆలోచించి వేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, జడ్పి చైర్ పర్సన్ అరుణ, జడ్పి మాజీ చైర్ పర్సన్ తులా ఉమా, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గోస్కుల రవి, గడ్డం హనుమాన్లు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వానిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వికాస్ రావు**

చందుర్తి, ప్రభాతవార్త.



కేంద్ర ప్రూభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి పార్టీ వేములవాడ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండ లంలోని మూడ పల్లి, మల్యాల, చందుర్తి, కట్టలిం గంపేట తదితర గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వికాస్ రావుకు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత ్వ నిధు లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఎవరో వచ్చి ఏదో చెప్పి మభ్య పెడితే ప్రజలు నమ్మవద్దని, మీ పిల్లల భవిష్యత్ కోసం బిజెపి బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు శుద్ధ జల కేంద్రాలు, ఉపాధి కోసం యంత్రాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్, లోకోజి సతీష్, స్థానిక నాయకులు, కార్యకర్తలున్నారు. ఈ సందర్భంగా వికాస్ రావుకు డప్పు చప్పుల్లతో స్వాగతం పలికారు.

# పోలింగ్ చీటిపైనే అన్ని..

పరకాల- ప్రభాతవార్త



ఎన్నికల్లో ఎప్పుడు లేని విధంగా ఎన్నికల కమీషన్ ఒట్ల శాతం పెంచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ చీటీలను బీఎల్‌వోల ద్వారా పంచిపెట్టింది. ఓటర్లకు ఓటు వేయడానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలింగ్ చీటిపైన ఓటరు ఫోటో పోలింగ్ కేంద్రం, మ్యాప్, బీఎల్‌వో పేరు, ఫోన్‌నెంబర్, కేంద్రం సమస్త వివరాలను ముద్రించింది. దీంతో గత ఎన్నికల్లో ఓటరు ఓటు వేయాలన్నా కేంద్రం ఎక్కడ ఉంది. ఓటు వేయడానికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఓటరు ఫోటోతో కూడిన పోలింగ్ చేటీలను పంపిణి చేస్తూ వాటి వెనుకాలే కేంద్రం మ్యాప్ వివరాలను పొందుపరిచారు. దీంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ విధానం అసెంబ్లీ ఎన్నికల్లోనూ అమలు చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు చేశారు. 2,17,054 మంది ఓటర్లు ఉన్నారు.

### ఓటర్లు వచ్చేలా చర్యలు....

మీ గుర్తింపును నిరూపించుకోవడానికి ఓటరు చీటి మాత్రమే సరిపాదు. మీ గుర్తుంపును బలపర్చుకోవాడానికి మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు లేదా, భారత ఎన్నికల కమీషన్ పేర్కొంది. 11డాక్యుమెంట్లలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా మీ వెంట తీసుకురావాలి. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ వరుసలో ఉన్న ఓటర్లందరికి టోకెన్ జారీ చేసి తమ ఓటు వేయడానికి అనుమతిస్తారు. మహిళలకు ప్రత్యేక క్యూ ఉంటుంది. వయో వృద్దులకు పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తారు. అందులు, శారీరక వైఫల్యంకలిగిన ఓటరు ఓటు వేయడం కోసం కంపార్టుమెంట్ వద్దకు తీసుకెళ్లేందుకు ఒక వయోజనుడిని సహాయకుడిగా అనుమతించవచ్చు. మొబైల్‌ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతించారు. ఒక నిర్ణీత అభ్యర్థి కోసం ఓటు వేయడానికి డబ్బు లేదా ఏదైనా ఇతర విధాలైన ప్రతిఫలాన్ని ఇవ్వచూపడం లేదా అంగీకరించడం చట్ట ప్రకారం అవినీతి చేష్టక్రిందకు వస్తుంది. ఏ ఒక్క ఓటరును వదిలివేయరాదు. ప్రతి ఓటు లెక్కించబడుతుంది.

### ఓటరు చెంతలోనే పోలింగ్ చీటీలు....

మండలాల వారిగా ఏర్పాటు చేసిన బీఎల్‌వోలు పోలింగ్ చీటీలను వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల ఇంటింటికి వెళ్లి పంపిణి చేస్తున్నారు. అలా పంపిణి చేసిన అనంతరం బీఎల్‌వోలు ఓటర్లకు పోల్‌చీటీలు ముట్టినట్లు సదరు ఓటరు ద్వారా సంతకాలు తీసుకుంటున్నారు. ఇలా పోలింగ్ చీటీలు ఇవ్వడానికి బీఎల్‌వోలు వెళ్లినప్పుడు ఇంట్లో ఓటర్లు లేకున్నా దిగులు పడకుండా ఓటింగ్ సమయంలో కేంద్రాల వద్ద ఉన్న బీఎల్‌వోల వద్ద నుంచి తమ పోలింగ్ చీటీలను సేకరించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చనే వెసులుబాటు కల్పించారు.

# ఓటు వేయండిలా..

పరకాల- ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుం డటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. పరకాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మధ్యే పోటీ నెలకొంది. ఎన్నికల్లో ప్రతి ఓటు ముఖ్యమే కావడంతో డమ్మీ ఈవీ ఎంలో అభ్యర్థుల గుర్తు ఏ నెంబర్‌లో ఉంటుంది. ఎలా నొక్కాలనే విషయాలపై పార్టీల కార్యకర్తలు నాయకులు, పల్లెల్లో వృద్దులు, నిరక్షరాస్యులకు అవగాహన కల్పిస్తున్నారు.

### -మీటా నెక్కొండిలా...

2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సైతం ఈవీఎంలను వినియోగించారు. కొందరికి వాటిపై అవగాహన లేక ఒకరికి వేయాల్సి న ఓటు మరొకరికి వేస్తే అభ్యర్థుల భవిష్యత్తు తారు మారయ్యే అవకాశం ఉంటుంది. అంతేగాక మీటా నొక్కకున్నా ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో అభ్యర్థుల అనుచరులు, నాయకులు, కార్యకర్తలు డమ్మీ ఈవీఎంలను పట్టుకొని గడప గడపకు ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల నెంబర్లను చూపిస్తూ మీటా నొక్కే విధానాన్ని అవగాహన కల్పిస్తున్నారు.

### -ప్రతి ఓటు కీలకమే...

నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టలు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు ప్రచారం సాగిస్తున్నప్పటికి వారి ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో అభ్యర్థుల గెలుసు కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఈవీఎంలతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. భారీ మెజార్టీ సాధించాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే, టిఆర్ఎస్ అభ్యర్థి చల్లా నేతృత్వంలో గులాభి దండు కదిలింది. అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటున్నారు.

### -ఈవీఎంలపై అవగాహన..

ఎన్నికల సంఘం ఆదేశాలతో నియోజకవర్గం లో అధికారులు ఇప్పటికే డమ్మీ ఈవీఎంలు వీవీప్యాట్లపై అవగాహన కల్పించారు. ఓటు వినియోగంపై ప్రధాన రహదారుల్లో వాల 'పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండటంతో పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ నిరక్షరాస్యులు, వృద్దులకు అవగాహన కల్పిస్తున్నారు. డమ్మీ ఈవిఎంలో ఆయా పార్టీల నాయకులు చేపట్టిన ప్రచారం అందరికి ఆకర్షిస్తున్నాయి. గురువారం జరిగే ఎన్నికల్లో ఈవీఎం ద్వారా అభ్యర్థుల భవిష్యత్తు బయటపడనుంది.

# బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డుకు చెందిన నక్క సతీష్ ఆధ్వర్యంలో తన అనుచరులు, ముఖ్యులు సంతోష్, రాజు, చందు, గట్టయ్య పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, చొప్పరి అన్వేష్, భూతగడ్డ అజయ్, రఫీ ఖాన్, తాళ్ల కల్యాణ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# డిసెంబరు 6నుంచి ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలోని ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 6నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 6, 11, 14, 18, 21తేదీల్లో, రెండవ సెమిస్టర్ పరీక్షలు 6, 11, 14, 18తేదీలలో, మూడవ సెమిస్టర్ పరీక్షలు 7, 12, 15, 19, 22తేదీలలో, నాల్గవ సెమిస్టరన పరీక్షలు 7, 12, 15, 19, 23తేదీలలో, ఐదవ సెమిస్టర్ పరీక్షలు 8, 13, 16, 20, 23తేదీలలోజరుగుతాయని, మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# డిసెంబరు 8నుంచి బీటెక్ సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలోని బీటెక్ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 8నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. బీటెక్ 5వ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 8, 12, 14, 16, 19, 21, 23తేదీలో, ఏడవ సెమిస్టర్ పరీక్షలు 11, 13, 15, 18, 20, 22వ తేదీలలో జరుగుతాయని మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని ఊకల్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డెపల్లి యాకయ్య ఆదివారం అనారోగ్యంతో మమరణించగా కుటుంబ సభ్యులను మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పూస మదు, మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రం లోని అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాల కమిటీల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సబ్ ఇన్‌స్పెక్టర్ దేశిని విజయ్‌కుమార్, దళిత రత్న అయిత మల్లేష్, ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మాచర్ల పరమేశ్వర్‌తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు ఐత కుమారస్వామి, ఐత సాంబయ్య, అయిత యాకయ్య, బల్లెం యాదగిరి, ఐత లక్ష్మణ్, దాసరి శ్రీనివాస్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్, అయిత కర్ణాకర్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. త

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని విలీన గ్రామం యెఖీన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగరావు ప్రచారంకు రాగా పెద్ద ఎత్తున ఒగ్గ కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జువ్వాడి రత్నాకర్‌రావు చేసిన పనులతో కోరుట్ల అభివృద్ధి చెందిందని, 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విద్యాసాగర్‌రావు కోరుట్లకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ, కాంగ్రెస్ విజయబేరిలో యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, హాథ్ సే హాథ్ జోడో యాత్రలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 6గ్యారెంటీలు ప్రకటించారన్నారు. మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకాల వంటి ప్రకటించారన్నారు. తెలంగాణ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన 5వందలకే సిలేండర్ ప్రకటించిన తర్వాత కేసీఆర్ గత 10ఏళ్లలో అధికారంలో ఉండి ఇవ్వని కేసీఆర్ 4వందలకే సిలేండర్‌ని ఇప్పుడు ఏ విధంగా ప్రకటిస్తా రన్నారు. బీజేపీ అంటే అదిక ధరలు, పన్నులు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం విపరీతంగా పెరిగిపోతున్న దేశం అప్పులు తప్ప ఏమి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### 30వ వార్డులో ప్రచారం

పట్టణంలోని 30వ వార్డు బెండపల్లి, గడి బురుజు ప్రాంతంలో ఎంబేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలతో జువ్వాడి నర్సింగరావు గెలుపుకై గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తామన్నారు.

## ఎలిగేడులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఈ నెల 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలో రామగుండం సిపి రమా రాజేశ్వరి ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి ఏసిపిల పర్యవేక్షణలో సుల్తానాబాద్ సిఐ జగదీష్ ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై ఏ వెంకటకృష్ణ, సుల్తానాబాద్ ఎస్సై విజేందర్,అశోక్‌రెడ్డి,వినిత,కేంద్ర బలగాలతో పోలీస్ కవాత్ నిర్వహించారు.

## ఇంటింటా ప్రచారం చేసిన ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి

జూలపల్లి,ప్రభాతవార్త :



ఇంటింటా ప్రచారం చేసిన ఎంపిపి రమాదేవి,ఈ మేరకు ఆదివారంరోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వ అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అగుడుతారన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేచినేని సంతోషరావు,ఉపసర్పంచ్ కొత్త మల్లేష్,ఎంపిటిసి తమ్మడవేణి మల్లేశం,కొత్త శ్రీధర్,ఆవుల గోపాల్,కొప్పుల శ్రీధర్,కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మామిడిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ ఎంపిటిసి దండె వెంకటేశ్వర్లు,జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,కూసుకుంట్ల రామ్ గోపాల్‌రెడ్డి,అమరగానీ ప్రదీప్‌గౌడ్,మానుమండ్ల సంపత్,ఎదుళ్ళ కనకయ్య,మానుమండ్ల శ్రీనివాస్,కోరేపు సంపత్,వడ్లూరి తిరుపతి,ఎండి గౌస్ పాషా,చింతమల్ల వీరయ్య,నేరువట్ల హనుమయ్య,మోదంపల్లి గంగయ్య,మానునుండ్ల నరసయ్య,తేజిరాజ్,చిదురు రాయమల్లు,మొదుంపల్లి బుచ్చయ్య, ఎదుల్లా జగన్,నేరువాట్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ బలగాల కవాతు

జూలపల్లి,ప్రభాతవార్త :

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు అదుపులో ఉంచడానికి ఆదివారం రోజున సాయంత్రం సమయంలో రామగుండం సిపి రెమ రాజేశ్వరి,ఐపిఎస్ ఆదేశాల మేరకు కే.జగదీష్,సుల్తానాబాద్ సిఐ ఆధ్వర్యంలో ఎ.వెంకటకృష్ణ, ఎస్సై జూలపల్లి,సుల్తానాబాద్ ఎస్సై విజేందర్,అశోక్‌రెడ్డి,వినిత,సర్కిల్ పోలీస్ సిబ్బందితో పాటు కేంద్రం భద్రతా బలగాలతో జూలపల్లి మండల కేంద్రాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.






## వికాస్ రావు గెలుపుకోసం విస్తృత ప్రచారం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పోసానిపేట్ గ్రామంలో వేములవాడ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావును గెలుపించాలని కోరుతూ మహిళలు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీజేపీకిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే తొలి బీసీ ముఖ్యమంత్రి అని, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు తీసుకున్న వారికి సంవత్సరానికి 4సిలేండర్లు అందిస్తామన్నారు. వరి రాష్ట్రంలో అత్యధిక మద్దతు ధర రూ. 3వేల వంద, రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, బత్తుల రవి, సురేష్, వినయ్, రఘుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి గెలుపు కోసం ఇంటింటాప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎలిగేడు,నారాయణపల్లి,ధూళికట్ట,లాలపల్లి,సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,గిట్ల ముకుందరెడ్డి,కోడలు సవితారెడ్డి,మాజీ ఎంపిపి కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్య, నారాయణపల్లి సర్పంచి మాడ కొండల్రెడ్డిల ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లు రైతుబంధు 24 గంటల కరెంటు 400 గ్యాస్ సిలిండర్లు రేషన్‌కార్డు మీద సన్న బియ్యం,ఆసరా పెన్షన్లు పెంపు లాంటి ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తున్న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మాజీ సర్పంచ్ మండిగ రాజనరసయ్య,రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ నర్సేని సుధాకర్‌రావు,సబ్బు శ్రీధర్,దూడ వీరేశం,శాంతిరెడ్డి,మారం కొమురయ్య యాదవ్,పోచయ్య, బసంపల్లి వినోద్,తిరుపతిరెడ్డి,సతీష్,నరేష్‌లతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- సంక్షేమాన్ని గెలిపియ్యండి
- నిరుపేదలకు అండగా ఉంటాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపర్ మండలం రాయపేట గ్రామంలో ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియో జకవర్గంలో జరిగిన అభివృ ద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయా లని అభ్యర్థిం చారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ప్రభు త్వం పంపిణీ చేస్తున్నదన్నారు. రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే నని, పెద్దపల్లిలో మనోహర్‌రెడ్డిని మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిఒసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపిపి నూనెటి సంపత్‌యాదవ్, సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని కుమార్, యువత అధ్యక్షులు, యూత్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# గంగారంలో ఇంటింటా ప్రచారంలో చేసిన జడ్పిటిసి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ అభ్యర్థి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు కోసం గంగారం గ్రామంలో కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో, ప్రతి రేషన్‌కార్డు ఉన్న మహిళకు 3000 రూపాయలు, కింద సౌభాగ్య లక్ష్మీ, పథకాన్ని, ప్రకటించడం జరిగిం దని, 400 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్‌ని, ప్రకటిం చడం అదేవిధంగా రైతు బంధు పథకాన్ని పెంచడం, పెన్షన్, 2000 రూపాయలు ఉన్న పెన్షన్ 3000 రూపా యలు, నిరంతరంగా అది చివరికి 5000 రూపాయలు, వికలాంగుల పెన్షన్ 4000 నుంచి నిరంతరంగా చివరి వరకు 6000, అతి నిరుపేద కుటుం బంలో ఉన్నటు వంటి ఏదైనా కారణవల్ల చనిపోతే ఆ కుటుంబానికి కెసిఆర్ భీమా ఐదు లక్షలు, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 15 లక్ష రూపాయలు పెంచడం, ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నటువంటి, ముఖ్యమంత్రి కేసీఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా అదే విధంగా పెద్దపల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని ఎమ్మెల్యేని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, కోరుకుంటూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొనుకటి మల్లారెడ్డి, ఎంపిటిసి కదురు మానస సతీష్, ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస



సతీష్, ఉపసర్పంచ్ మేడి తిరుపతి, టిఆర్ఎస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు తిరుపతి, వార్డు సభ్యులు ఆవుల తిరుపతి, టిఆర్ఎస్ నాయకులు ముస్కు అంజిరెడ్డి, మేడిది సంపత్ పాల్గొన్నారు.

# కుటుంబ సంక్షేమ నిధి చెక్కు పంపిణీ

- సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి
- టిఎస్టీయు టిఎఫ్ ఎమ్మెల్సీ అలుగబెల్లి నర్సిరెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్‌లో తెలం గాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, టిఎస్టీయు టిఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు జంగయ్య, కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ఇటీవల మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తిరుకోవెల వెంక టేశం కుటుంబానికి 6 లక్షల రూపాయల చెక్కును అందజే శారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ నర్సి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వం బడులను బతికించుకో వాలని, పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుల్ని నియమించాలి. ప్రి ప్రైమరీ విద్యను ప్రారంభించాలి. ప్రభుత్వ విద్యకు నిధులను పెంచాలన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఉపాధ్యాయుల సమస్యలు కల్పించాలి. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకొవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యాక్షులు అయిటి సుశీల, డా. టి శ్రీనివాస్, కోశాధికారి మనుపాటి బన్న, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ కొంద్ర అనిల్, కార్యదర్శులు ఆగమయ్య, పి వి. ప్రసాద్, శ్రీనివాస్‌రావు, గడ్డల శ్రీధర్, ఎండి కలిద్ పాషా, సిరిపురం శ్రీనివాస్, జిల్లా బాద్యులు, మండల బాధ్యులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జరిగే కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నేడు జరిగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారాక రామారావు రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండలపార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన సందర్భంగా 4 మండలాలైన ఏటూర్‌నాగారం, మంగపేట, తా డ్వాయి, కన్నాయిగూడెం, మండలాల్లోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ రోడ్డు షోను విజవంతం చేయాలని కోరారు. ఇటీవలే ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్త లకు, ప్రజలకు, అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ ల్యాండ్ అయ్యే హెలిఫ్యాడ్ గ్రౌండ్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## రాఘవపట్నంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గడప గడపకు ప్రచారం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల మాయమాటలు నమ్మవద్దని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అబివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, వారిని ఓటుతో బొందపెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుద్దాల మహేష్ ఆధ్వర్యంలో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శంకర్‌రావుపేట్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్ ఆధ్వర్యంలో గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోలి లక్ష్మి, గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి బొల్లం రామ గంగరాజాం, సుద్దాల గణేష్, మోహన్‌రెడ్డి, తిరుపతి, సుద్దాల విష్ణు, కృష్ణకొత్తూరు రాకేష్, అంతెల్పుల రవి, సుద్దాల లక్ష్మినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి ఓటేసిన వారు ll45 మంది

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలో 80 ఏళ్లపై వయోవృద్దులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు 40 శాతం వైకల్యం ఉన్నవారికి ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యం మొదటిసారిగా ఎన్నికల కమిషన్ కల్పించగా జిల్లాలో 1145 మంది వినియోగించుకున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పకడ్బంధీగా ఏర్పాటు చేసిన ఈ ఇంటి నుండి ఓటింగ్ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గంలో 468 మంది, ధర్మపురి నియోజకవర్గంలో 303 మంది, కోరుట్ల నియోజకవర్గంలో 303 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వినియోగించుకున్న వృద్దులను దివ్యాంగులను అసోసియేషన్ తరపున అభినందించారు. ఈ నెల 30న సైతం వయోవృద్దులు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్, ఎండి యాకూబ్, పి. హన్మం త్‌రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, సయ్యద్ యూసుఫ్, బి. రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడిని గెలిపించండి...అభివృద్ధి చూడండి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చూడని అభివృద్ధి కాంగ్రెస్‌తో జరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసి అవకాశమివ్వండి... అభివృద్ధిని చూడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో రజక, బుడగజంగాల సంఘ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గెలిపించిన పక్షంలో ఆయా సంఘాల అభివృద్ధికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధి అంతా శూన్యమని ఆయన కొడుకు బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కు ప్రజల సమస్యలపై, నియోజకవర్గ సమస్యలపై ఎలాంటి అవగాహన లేదని అంతా కుటుంబ లబ్ది కొరకే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారాని తెలిపారు. అభివృద్ధి కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని...అవినీతి బిఆర్ఎస్‌తో సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడకుంట్ల సాయి, విడిసి మాజీ చైర్మెన్ కంది బుచ్చిరెడ్డి, కొత్తపెల్లి రాజేంధర్, రాజరెడ్డి, లక్ష్మినారాయణ, రాజేశం, ఆయా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ నేతల ఎన్నికల ప్రచారం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే తనయుడు, కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ గెలుపే లక్ష్యంగా పట్టణంలోని 18వ వార్డులో, 19వ వార్డులో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాలనలో కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో ఉందని మరింత అభివృద్ధికై మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, అభివృద్ధి కొనసాగిందని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు జావేద్, శ్యామ్‌ప్రసాద్, బేగం, రాధ విజయ, మున్సిపల్ వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, పూదరి సుధాకర్‌గౌడ్, మార్గం గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, ప్రవీన్, రాజేశ్వర్‌గౌడ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో దూసుకెళ్తున్న కారు

**- రోజు రోజుకు డీలాపడు తున్న హస్తం**
**- గెలుపు ధీమాలో దాసరి**
**- కాంగ్రెస్ కన్నా రేసులో ముందున్న బిఎస్‌పి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో త్రిముఖ పోటీ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిఎస్‌పి ముగ్గురు మధ్యలో పది రోజుల క్రితం హోరాహోరీగా పోటీ ఇచ్చిన రాజకీయ నాయకులు మూడు రోజుల క్రితమే బిఆర్ఎస్ గాలికి బిఎస్‌పి, కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పతనం అయ్యే పరిస్థితి ఏర్పడింది. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యలో పది రోజుల క్రితం కాంగ్రెస్ ఒక రూపు ఏర్పరచుకున్నప్పటికీ బస్తీ బాటలో దూసుకుపోయినప్పటికి విజయ రమణా రావు గెలుస్తున్న అనే ధీమాతో ఉండగానే ఒకసారి పెద్దపల్లి ప్రజలు కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి అతని చేసిన పనులు, కార్యక్రమాలను చూసి జనాలు బిఆర్ఎస్‌కు మద్ధతు పలుకుతున్నారు. మనోహర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమంలో వెళ్లినప్పుడు ఘన విజయంగా ప్రజలందరూ దాసరి మనోహర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా చూడాలని పెద్దపల్లి ప్రజలు కోరుకుంటున్నారు. బిఆర్ఎస్ గాలికి కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. మొన్నటి వరకు విజయ రమణా రావు గెలుస్తా అనే ఉత్సాహంతో ఉన్నప్పటికీ గత మూడు రోజుల్లో ఛేంజ్ అయిపోయింది. అటు, ఇటు వెళ్లడం ఎందుకని, మన సొంత గూటి బిఆర్ఎస్‌లోకి వెళితే అన్ని రకాల స్కీములు పెట్టిన కెసిఆర్‌కు ఈ విధంగా రుణం తీర్చుకుందాం అని పెద్దపల్లి ప్రజలు దాసరి మనోహర్ రెడ్డి దూటిలోకి చేరారు. దీంతో బిఆర్ఎస్ విజయభేరి మోగడం ఖాయమని ప్రజలు అనుకుంటున్నారు.

## బీఆర్ఎస్ అంటే స్కీంలు

**సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త;**

కాంగ్రెస్ అంటే స్కాంలుకాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే. దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు60 ఏళ్ల లో జరుగని అభివృద్ధిని పదేళ్లలోనే చేశామూసీ మురికి నీరు, కరెంటు కోతలు ఆకలి దారిద్ర్యాలను లను పారద్రోలింది. కారు గుర్తేఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే నాశనమే. మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి వారి పాలనలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా?అరగంటసేపు మాట్లాడలేని నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదుసొంతలాభం చూసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేదు. బీఆర్ఎస్‌తోనే పేదలకు భరోసా డ్రైపోర్ట్ , ఇండస్ట్రియల్ పార్కుతో 20వేల మంది యువతీ యువకులకు ఉపాధిమీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి. సూర్యాపేట బీఆర్ఎస్ అంటే స్కీంలు. కాంగ్రెస్ అంటే స్కాంలు అని మంత్రి, బిఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ గ్రామంలోకి వచ్చిన అభివృద్ధి ప్రదాత ను పూలవర్షంలో ముంచెత్తారు. ఈ సందర్భంగా వచ్చిన వేలాదిమంది ప్రజలతో మాట్లాడిన మంత్రి కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అన్నారు. దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు తప్పా. గ్రామాలు, పట్టణం లో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే భవిష్యత్తు నాశనమే అన్నారు. జగదీష్ రెడ్డి ఏమీ చెయలేదు అంటున్న దామోదర్ రెడ్డి వారి పాలనలో మా బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేట జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అరగంటసేపు మాట్లాడలేని ,నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదన్నారు. మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి అని పేర్కొన్నారు. పదవులు,సొంతలాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేరని అన్నారు.




## గడప గడపకు ప్రచారం నిర్వహించిన నల్లా మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మద్ధతుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి ఆదివారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే, కెసిఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు బీమా, 24గంటల కరెంట్, కల్యాణ లోక్ష్మ, పెన్షన్ లాంటి మరెన్నో పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని అన్నారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

**-మహాముత్తారం (అడవిముత్తారం)**

**ఎస్ఐ సుధాకర్ దాసరి -గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్**

మహాముత్తారం, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని యామన్‌పల్లి, మాదారం, సింగారం, స్థంభంపల్లి(పికె), రేగులగూడెం, బోర్లగూడెం గ్రామాలలో సిఆర్‌పిఎఫ్, సివిల్ సిబ్బందితో కలిసి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ దాసరి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవ్వరూ కూడా ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వేఛ్ఛాయూత వాతావరణంలో వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్ దాసరితో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కన్వీనర్‌గా కందుల

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ సిపిఐ పార్టీ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారంహుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం లోని అమరవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సిపిఐ సహాయ కార్యదర్శిగాఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా ఎన్ను కున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే సింగరేణికి చీకటి రోజులు వస్తాయి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మితే సింగరేణి సంస్థకు చీకటి రోజులు వస్తాయని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. ఆదివారం యైటింక్లయిన్ కాలనీలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల మీద ఉన్న మమకారంతో కార్మికుల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కోల్ ఇండియా సంస్థ కార్మికులకు లేని సౌకర్యాలు అనేకం సింగరేణి కార్మికులు పొందుతున్నారని ఆయన తెలిపారు. సింగరేణికార్మికులకు ఏ సంస్థలో లేని విధంగా లాభాల వాటాను కూడా అధికంగా పెంచారని తెలిపారు. 1999 నుంచి లాభాలు గడిస్తున్న సింగరేణి సంస్థ కేవలం 10శాతం మాత్రమే నికర లాభాల నుంచి కేటాయించే సంప్రదాయం కాంగ్రెస్ పాలన 2014 వరకు ఆరు శాతం పెంచి 16శాతంకు పరిమితం చేసిందని తెలిపారు. తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో 32శాతం పెంచారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలోని విఆర్ఎస్ గోల్డెన్ షేక్ హ్యాండ్ ద్వారా అనేక మంది కార్మికులను తీసివేయడం, అనేక ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడటం జరిగిందని అన్నారు. లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. కార్మికులకు అదనపు డిమాండ్లను అనేకం ఇచ్చారని, ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి ప్రారంభించారని, మెడికల్ ఇన్‌వాలిడేషన్ చేస్తూ దాదాపు 15వేల మంది కార్మికులకు నూతనంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయితే హ్యాట్రిక్ సాధించిన ఘనత సింగరేణి కార్మికులకే దక్కుతుందని, దీని కోసం కార్మికులతా కృత నిశ్చయంత పని చేయాలని, స్థానిక రామగుండం నుంచి కోరుకంటి చందర్‌ను రెండవ సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేంలో నాయకులు మాదాసి రామ్మూర్తి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ రావు, కొంగర రవీందర్, హమీద్, సంపత్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, బుద్దార్తి బాపు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి హెచ్ఎంఎస్ మద్ధతు

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి సహకారం
- పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ సమక్షంలో రియాజ్ అహ్మద్ ప్రకటన
- పాల్గొన్న పరిశీలకులు మోహన్ జ్యోషి, సీనియర్ నాయకులు జీకే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు కోసం హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హెచ్ఎంఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నాడు గోదావరి ఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని హెచ్ ఎం ఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆనాడు రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలు సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ స్వార్థానికి ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పక్కకు పెట్టేశారని రియాజ్ అహ్మద్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష తీరాలంటే కెసిఆర్ ప్రభుత్వాన్ని కూలదోయాలని, అందుకోసం హెచ్ఎంఎస్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మోహన్ జ్యోషి మాట్లాడుతూ దేశంలో బిజెపి, బిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంకు బిఆర్ఎస్ ఒక ఏజెంట్‌గామారి అనేక అవినీతికి పాల్పడుతుందని అన్నారు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతికి బిజెపి మద్దతు ఇస్తుందని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను కూలదోయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అనేక సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కార్మిక సంఘాల మద్ధతుతో ఈ సారిరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నట్లు రామగుండంలో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో కూడా అదే పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారని, ప్రస్తుతం కూడా అదే విధంగా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన అన్నారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు బొమ్మక రాజేష్, పెంచాల తిరుపతి, హెచ్ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ, ఖయిం తదితరులున్నారు.

# దాసరికి మద్ధతు తెలిపిన మసీద్‌ల ఇమామ్‌లు, మౌజాన్‌లు, ముస్లిం యువకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి మండలంలోని పలు మసీద్‌ల ఇమామ్‌లు, మౌజాన్‌లు, ముస్లిం యువకులు మద్ధతు తెలిపారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తబ్రేజ్, రఫీఖాన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో వారు చేరారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి ఆదివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీద్ ఇమామ్‌లను, మౌజాన్‌లను గుర్తించి గౌరవ వేతనం (తోఫా) ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం అని, మళ్లీ మూడోసారి రాష్ట్రంలో కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని, పెద్దపల్లి నియోజక వర్గంలో భారీ మెజారిటీతో మళ్లీ దాసరి మనోహర్ రెడ్డి గెలవాలని ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌లు ఫయిమ్, మునీర్, అతీఖ్, జాఫర్, హుస్సేన్, షాహిద్, అమ్రాన్ తదితరులున్నారు.

# కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పవన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దాముక పవన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. నియమకానికి సహకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామికి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామికి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, 41వ డివిజన్ అధ్యక్షుడు ఫజల్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శివ, యూత్ నాయకుడు జంజరల అజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



రాష్ట్ర స్థాయి కబడ్డి పోటిలో క్రీడకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కబడ్డి అసోసియేషన్ సెక్రెటరి తిరుపతి అన్నారు. అదివారం సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జిల్లా కబడ్డి అసోసియోషన్ అధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కబడ్డి ఎంపిక పోటిలో 200 మంది క్రీడాకారులను పాల్గొన్నారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4 నుండి 6వరకు నిజమాబాద్ జిల్లా మెండోరా మండలం బసపూర్ గ్రామంలో కబడ్డి 70వ సీనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డి పోటిలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ్డు రాములు, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరి ముసుకు మల్లారెడ్డి, రవీందర్,సంతోష్, మదన్, ప్రతాప్, అనుష, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైంది

చందుర్తి, ప్రభాతవార్త.



రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించిందని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షత వహించిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ చేసిన నిర్విరామ కృషి వల్ల గొప్ప రాజ్యాంగం రాసుకోగలిగామని అన్నారు. భారత రాజ్యాంగం మనందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని ఇచ్చిందని, రాజ్యాంగంలో ప్రతి పౌరునికి ఇచ్చిన ఓటు హక్కు చాలా విలువైందని అన్నారు. దీన్ని ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా వేసినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని అన్నారు. తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడి, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 వసంతాలైనప్పటికీ భారత దేశం ఇంకా అనేక సామాజిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదని అన్నారు. ప్రభుత్వ విధానాలతో ఇప్పటికీ కుల తత్వం, మతత్వం వంటి సంకుచిత భావజాలు ప్రజల్లో వెంటాడుతున్నాయని, ప్రజలు మూఢ నమ్మకాలతో మునిగిపోతున్నారని, ప్రజల్ని హేతుబద్ధమైన ఆలోచన, ప్రశ్నించే తత్వంతో నడిపించడానికి రాజ్యాంగం పట్ల ప్రభుత్వం విస్తృత ప్రాచూర్యాన్ని కల్పించాలని అన్నారు.

# పట్టణంలో బిఆర్ఎస్ వినూత్న ప్రచారం

**-పాల్గొన్న జూనియర్ కేసీఆర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరి ఖనిలో వినూత్నమైన రీతిలో ప్రచారం జరుగుతుంది. ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలో కెసిఆర్ వేషాధారణలో ఒక ఓటరు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. చాలా ఆసక్తిగా ప్రజలు ఈ జూనియర్ కెసిఆర్‌ను చూసి ఆనంద పడ్డారు. ఎన్నడూ లేని విధంగా కెసిఆర్ వేషాధారణతో ఒక ప్రచార రథం ఎక్కి కెసిఆర్‌ను అనుకరిస్తూ చేసిన ప్రచారం ప్రజలను ఆకర్షించింది.

# ఉద్యమాల పురటిగడ్డపై.. చేజేతులారా.. చేజారిపోతున్న కమలం

**- సన్నగిల్లిన సానుభూతి.. రెండు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ.. నువ్వా...? నేనా..?**







**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఉద్యమాల పురటిగడ్డ.. చైతన్యవంతమైన ప్రజలు ఒక్కసారి ప్రాణమిస్తే.. కడదాక వెంటనడిచే నియోజకవర్గ ప్రజలు.. ఆ ప్రజలను కాదని, ప్రజల అనుమతి లేకుండా ముఖ్యమంత్రిపైననే పోటీకి తలపడుతునాన్న ధీమాతో.. రాజకీయ భిక్ష పెట్టిన నియోజకవర్గ ప్రజలను వదిలిపెట్టి.. గజ్వేల్‌లో గజం దూరం అడుగులు వేయడంతో.. ఒక్కసారిగా ప్రజల్లో సానుభూతి పవనాలు సన్నగిల్లుతూ వచ్చాయి.. ఆ గడ్డపై ఎప్పుడు ఎన్నికలు జరిగిన రాష్ట్ర నలుమూలాల నుండి హుజురాబాద్ ఫలితాలపైననే బెట్టింగ్‌లు జరుగుతూ ఉంటాయంటే అతిశయోక్తి కాదు.. ఈ నియోజకవర్గ ప్రజల ఓటర్ల నాడి సర్వేలకు సైతం అంతిచిక్కడం నిన్న మొన్నటి వరకు కష్టమే అయింది. నాటి నక్సల్స్ బరి ఉద్యమం నాటి నుండి ఆనాటి ఆదర్శ కళాశాలలో ఎందరో ఉద్యమ బిడ్డలు పురుడు పోసుకున్నారు. నాటి 1969 తెలంగాణ పోరాటంతో పాటు, నిన్న 2001తెలంగాణ ఉద్యమంలో హుజురాబాద్ ప్రాంతం 15సంవత్సరాల పాటు అలుపెరగని పోరాటాలు చేసింది. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలోనే పన్నెండు గంటల పాటు రైళ్ల రాకపోకలను పూర్తిగా స్థంభింపజేసిన ఉప్పల్-జమ్మికుంట రైల్వే స్టేషన్ల రైల్వే బోర్డు శాఖలో సువర్ణ అక్షరాలతో లికించబడ్డాయి. చదువుకున్న రోజుల్లో ఉద్యమ భావాలు కల్గిన ఈటల రాజేందర్ లెఫ్ట్ ఓరియెంటెండ్ భావాలు కల్గిన వ్యక్తిగా రాజకీయ విశ్లేషకుల్లో, మేధివి వర్గాలలో ఆనాడు గుర్తింపు పొందారు. 2004నుండి 2021వరకు సాదారణ ఎన్నికలతో పాటు పలు ఉప ఎన్నికల్లో ఏడుసార్లు ఎన్ని శక్తులు అడ్డుపడ్డ విజయం వైపే అడుగులువేసి విజేతగా నిలిచాడు. ఆనాటి లెఫ్ట్ భావాలు కల్గిన వ్యక్తి 2021 ఉప ఎన్నికల్లో కాప్టలిస్టుగా ప్రజల్లో బయట పడ్డాడు. అధికార ప్రభుత్వం వందలాది కోట్లు ఎన్నికల్లో ఖర్చుచేస్తుంటే.. ఈటల ఎక్కడ తగ్గకుండా తానేం తక్కువ కాదంటూ కాప్టలిస్టుగా అవతారం ఎత్తాడు. అడపదడప సుడిగలిలా ఎప్పుడు అలా వచ్చి ఇలా వెళ్లిపోయాడు. 2021ఉప ఎన్నికలో హుజురాబాద్ నుండి బిజెపి పార్టీ గెలవడం అంటే.. అది కేవలం ఈటల రాజేందర్‌ను కేసీఆర్ ప్రభుత్వం మెడపట్టి గెంటివేసిందన్న ఈటల చేసిన ప్రచారహోరుతో అయ్యో... పాపం... అంటూ సానుభూతి పవనాలు దశ, దిశల చుట్టుముట్టి, ఎన్ని శక్తులు వెంట పడ్డ ఈటల రాజేందర్ విజయం సాధించారు. ఇప్పుడు 2023 నవంబర్ 30న జరుగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో ఈటల రాజేందర్‌కు ఆనాటి చరిశ్మ ఎక్కడ కనిపించడంలేదు. ఈటల ఎంత ఆర్థిక సంపన్నుడో.. అయనకు ధీటైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఆర్థికంగా వారు సంపన్నులే కావడంతో ఈసారి ఎన్నికల ప్రచార హోరు కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే హోరాహోరిగా జరిగింది. మొత్తం బిజెపి ప్రచార పర్వం ఆయన సతీమణి ఈటల జమునరెడ్డి భుజస్కందాలపై వేసుకుని అలుపెరగని ప్రచార పోరు జరిపినప్పటికి ఈటల రాజేందర్ కనిపించని లోటు నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా కనిపించింది. దీనికి తోడు బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటాపోటిగా ప్రచారాలను నియోజకవర్గంలో హోరెత్తించడంతో ఈటల రాజేందర్ పేరు మసకబారిపోయింది.

**త్రిముఖ పోటీ ఉన్న... బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ..** నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గంలో 2004 ఎన్నికల నాటి నుండి నేడు జరుగుతున్న ఈ అసెంబ్లీ ఎన్నికల వరకు వెంట ఉన్న ప్రథమ శ్రేణి నేతలు.. ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు మారుతూ వచ్చారు. ఆనాడు ఉద్యమకాలంలో ఉన్న నేతలు ఈటల వెంట 2021 ఉప ఎన్నికలో పరోక్షంగా ఆయన గెలుపుకు సహకరించారన్న అపవాదులు ఉన్నాయి. ఇప్పుడు అందురు రాజకీయంగా ఈటల రాజేందర్‌కు ప్రత్యేర్థులే కావడం.. ఏడుసార్లు గెలిపించిన ఆ వ్యక్తి మీ గుండెలపై తన్ని.. ఆయన శామీర్‌పేట నివాసిని దగ్గర ఉన్న గజ్వేల్‌కు వెళ్లిపోయాడని.. ఆయన ఇక్కడ గెలిచిన రేపు రాజీనామా చేసేది ఈ స్థానమేనని, రాజకీయ ప్రత్యర్థులు నియోజకవర్గ ఓటర్ల మదిలో బలంగా నాటారు. నువ్వా..? నేనా...? హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ లేని లోటు తేటతెల్లం కావడంతో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు నియోజకవర్గంలోని ఓటర్ల గుండెల్లో అతుకుపోవడానికి వారివురు తమదైన శైలిలో ప్రజల్లో ఆయా పార్టీల మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ, వారి సొంత ఎజెండాలతో ప్రజల గుండెల్లో చొచ్చుకుపోతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికి మూడు పర్యాయాలు నియోజకవర్గంలోని ఐదు మండలాలు చుట్టుముట్టి ఆయన, ఆయన భార్య శాలినిరెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి ప్రజలతో మమేకమైపోయి కొంగుచాచి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ గత 10సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ, ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ పాడి కౌశిక్‌రెడ్డి పడుతున్న పాట్లు అన్ని వర్గాల ప్రజలను అయ్యో.. గత 8 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు యువతకు చేరువైన ప్రణవ్‌బాబు రాజకీయాలలో కొత్త అయిన, ప్రజల కష్టసుఖాలు అంచనాలు వేయడంలో దిట్ట. హుజురాబాద్ రాజీయాలను అవపోతన చేసుకున్న ప్రణవ్‌బాబు ప్రజలతో ప్రత్యేక్ష సంబందాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలను గౌరవిస్తూ ముందడుగు వేస్తున్నాడు. ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, రాజకీయ సర్వే సంస్థలు తేటతెల్లం చేస్తుండడంతో ఇక్కడి నియోజకవర్గ ప్రజలు 23సంవత్సరాలుగా ఒకే వ్యక్తి ఏడుసార్లు ఓటు వేసాం... ఇక చాలాదా..? ఒకసారి పొల్లగానికి ఎద్దాం.. అంటూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రణవగాలులు వీస్తున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఒకరికిఒకరు గెలుపు కోసం నువ్వా...? నేనా..? అనే విధంగా రాజకీయంగా ఓట్లు రాబట్టుకోవడానికి ఎవరికి వారు ఎత్తులు, పైఎత్తులతో ముందుకు సాగుతుండడంతో ఈ ఇరువురి ప్రవాహంలో ఈటల రాజేందర్ కనిపించకుండా పోవడం ఈ ప్రాంత ఓటర్లు కొంత వరకు ఆయనను మరిచిపోయారని చెప్పకతప్పదు.. ఈటల రాజేందర్‌కు 2018 సాధారణ ఎన్నికల ఓట్ల నాటి కంటే 2021 ఉప ఎన్నికలో 1లక్ష 07వేల పై చిలుకు ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 83వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 3వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి. ఆనాడు ఈటల రాజేందర్‌కు పడ్డ ఓట్లన్ని కాంగ్రెస్ పార్టీ ఓట్లేనని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓట్లు బిఆర్ఎస్‌కే పడ్డాయని, 2018లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కౌశిక్‌రెడ్డికి 63వేల పై చిలుకు ఓట్లు వచ్చాయి. ఇప్పుడు జరుగుతున్న ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు పడ్డ ఓట్ల శాతం నుండి 50శాతం మేర కాంగ్రెస్ పార్టీ పంచుకోబోతున్నట్లు విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఈసారి పోటీ తీవ్ర స్థాయిలో ఉండబోతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఈటల రాజేందర్‌కు పడే ఓట్లు ఆయన సొంత ఇమేజి పైననే ఎక్కువ శాతం ఓట్లు పడడంతో పాటు ఒక 10-15వేల ఓట్లు బిజెపి అభిమానులు వేస్తారని, రాజకీయ విశ్లేషకులు అంచానలు వేస్తున్నారు. ఏదిఎమైనప్పటికి ఉప ఎన్నికలలో ఈటల రాజేందర్‌కు పడ్డ ఓట్ల నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఏ మేరకు రాబట్టుకుంటారో.. వారి ఇద్దరిలో ఒకరు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈటల రాజేందర్ నియోజకవర్గం దాటి గజ్వేల్‌కు వెళ్లడం ఆయన స్వయంకృత అపరాదంగా ఈ ప్రాంత ఓటర్లు భావిస్తున్నారు.. ఆయన ఇక్కడ ఓడిపోతే చేజేతూలారా.. చేతికొచ్చిన కమలం పువ్వును నేల జారవిడుచుకున్న నాయకునిగా మిగిలిపోతాడు.

## ఎన్నికల ప్రచారంలో దుద్దిళ్ల సోదరులకు ప్రజల నీరాజనాలు

**- గ్రామాల్లో జాతరలను తలపిస్తున్న కాంగ్రెస్ ప్రచారాలు**

**- ప్రజల స్పందనలతో కాంగ్రెస్ క్యాడర్‌లో నూతనోత్సాహం**



**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాలు గ్రామాల్లో జాతరలను తలపిస్తున్నాయి. కాం గ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు నియోజకవర్గంలో చేస్తున్న ఎన్నికల ప్రచారాల్లో ప్రజలు, మహిళలు జననీరాజనాలు పడుతున్నారు. నియోజకవర్గంలోని 10మండలాల్లో ఎక్కడ ఎన్నికల సభలునిర్వహించినా ప్రజల స్పందన విపరీతంగా ఉండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి మంథని నియోజకవర్గమునకు రెండు పర్యాయాలు కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ వచ్చి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దీనిలో ఒకటి రోడ్‌షోకాగా మరొకటి మీటింగ్ నిర్వహించారు. మంథని నియోజకవర్గంలో రాహూల్‌గాంధీ రోడ్‌షోలు ఊహించిన దానికన్న ఎక్కువగా విజయవంతం కావటంతోపాటు అంబట్‌పల్లిలో ఏర్పాటు చేసిన రాహూల్‌గాంధీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. నియోజకవర్గంలోని మహాముత్తారం, కాటారం, మహాదేవపూర్, పలిమెల, మల్హర్ మండలాల్లో శ్రీదర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ఎన్నికల ప్రచారభాద్యతలు తీసుకుని తనదైన శైలిలో ప్రచారాన్ని చేపట్టుతున్నారు. గ్రామాల్లో శ్రీనుబాబు నిర్వహించే ఎన్నికల ప్రచారానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. మంథని నియోజకవర్గం చాలా విస్తీర్ణంతో ఉండటంతో సమయం సరిపోకపోవటంతో శ్రీనుబాబు 5మండలాల ఎన్నికల ప్రచారాన్ని పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు తన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తుంది. ఎన్నికల ప్రచార ర్యాలీలు లేక జాతరలు జరుగుతున్నాయా అన్నట్లుగా శ్రీధర్‌బాబు ప్రచారం సాగుతుంది. కమాన్‌పూర్ మండలం నుండి పలిమెల మండలం వరకు ఎక్కడ చూసిన ఇదేవిదంగా ప్రజల స్పందన కనిపిస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తుంది. మరో 48గంటల్లో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో ముందున్నను చివరి 24గంటల్లో ఏం జరుగుతుందోనని ఇప్పటి నుండే అప్రమత్తంగా ఉన్నారు. అధికార పార్టీ నాయకులు డబ్బులు పంచిపెట్టడానికి సిద్దమవుతున్నారని దీనిని ధీటుగా ఎదుర్కొనే విధంగా కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయిలో సిద్ధమయ్యారు. అటవీ ప్రాంత గ్రామాల్లో కాంగ్రెస్‌శ్రేణులు శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శ్రీధర్‌బాబు భూపాలపల్లి జిల్లా పరిధిలోని మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే శ్రీనుబాబు పెద్దపల్లి జిల్లా పరిధిలోని మండలాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇద్దరు సోదరులు నిత్యం ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ ప్రకటించి ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలకు చేరవేస్తే వారిసమస్య పరిష్కారానికి స్పష్టమైన హామి ఇస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడటంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో గెలుపు ధీమా కనిపిస్తుంది.

# పనులు పథకాలు ముందుకు సాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి

**- ఎన్నికల సమయంలో అయోమయానికి గురికావద్దు**

**- బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త:** ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యధావిధిగా జరగాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఎన్నికల సమయంలో ప్రలోబాలకు గురై తప్పుడు నిర్ణయం తీసుకోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ మహాముత్తారం మండలంలోని పంకె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన తాను రాజకీయంగా పైకి వస్తే ప్రజలనుండి నన్ను దూరం చేయటానికి చూస్తున్నారని ఆయన అన్నారు. తనపైన వచ్చిన ఆరోపణలు ఒక్కటికూడ నిరూపణ కాలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజలకు అందుబాటులోఉండి సేవలు అందించానన్నారు. గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని తాను పదవులు ఇస్తే దానిద్వార కోట్లు సంపాదించుకుని ఎన్నికల సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఎంపిపి పదవికాపాడుకోవటానికి తాను ఎంపిటిసిలతో మాట్లాడి ఒప్పిస్తే నేడు తనపైన మాట్లాడుతున్నారన్నారను. సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు. నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కాంగ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డుఉన్న వారిపైన కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను అధికారంలోకి రాగానే అమలు చేస్తూ తాను స్వంతగా కొన్ని సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందని ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్టుకు అనూహ్యస్పందన

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఆదివారం అల్ఫోర్స్ వివిధ బ్రాంచిలలో అల్ఫోర్స్ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించబడింది. వివిధ ప్రాంతాల నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ టెస్టు వ్రాయుటకు రావడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. 4753 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ పరీక్ష వ్రాయుటకు వచ్చారని, ఈ టెస్టు ద్వారా మెరిట్ సాధించిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ రెండు సంవత్సరాల ప్రోగ్రాంలో స్కాలర్షిప్ ఇవ్వబడును అని, ఏఎస్ఏటీకు మంచి స్పందన రావడం నాకెంతో ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ స్కాలర్షిప్ టెస్టును వ్రాసిన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.






# రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల కరీంనగర్ రూరల్ నందు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని కరీంనగర్ నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హాజరైయ్యారని, వారు విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను తెలియజేసారని తెలిపారు. బి.రవీందర్ ఈ కార్యక్రమం ప్రాముఖ్యత గూర్చి వివరించారని, అదేవిధంగా గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారని, ప్రథమ బహుమతి జి.నరేష్ బిజెడ్సి థర్డ్ ఇయర్, ద్వితీయ బహుమతి కే.అనురూప్ సాయి బీకాం




ఫస్టియర్, తృతీయ బహుమతి జి.నితిన్ ఎంపీసీఎస్ థర్డ్ ఇయర్ బహుమతులు పొందారని తెలిపారు.

# డిశంబర్ 3న లక్ష దీపోత్సవం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కార్తీక మాసంలో భాగంగా కరీంనగర్ మండలం నగునూర్లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో డిసెంబర్ 2 శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, 3వ తేదీ ఆదివారం సాయంత్రం లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి, వేదపండుతులు పురాణం మహేశ్వర శర్మ తెలిపారు. 3న సాయంత్రం కార్తీక మాస ప్రయోక్త చతుషష్టిపూజలు, దీపాసంకల్పం, దీపారాధన, మహా మంగళహారతి అనంతరం దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు భాగస్వాములై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. దీపోత్సవ కార్యక్రమ పూర్తి వివరాలకు ఆలయ నిర్వహాకులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# మీపిల్లల భవిష్యత్తుకు అండగా కాంగ్రెస్

### - బిఆర్ఎస్ దొంగహామీలను నమ్మొద్దు
### - లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలలో జోరుగా ప్రచారం
### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, ప్రభాతవార్త :** మీపిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్, వేగురుపల్లి, చెంజర్ల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ జోరుగా ప్రచారం చేశారు. ముందుగా గ్రాలాలలోకి వచ్చిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి అనురాధకు మహిళలు డప్పుచప్పుళ్లతో కోలాటాలతో పూల వర్షం కుపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలతకు మరోసారి మోసపోవద్దన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ను ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. 9ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నముతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మానకొండూర్ నుండి వేగురుపల్లి వరకు రెండు లైన్ల రహదారిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదప్రజల అభివృద్ధి కోసం వైద్య, విద్య కోసం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే తానే నిధులు మంజూరు చేశానని ఎమ్మెల్యే రసమయి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తమ కుటుంబ సభ్యులపై, ఎంపీపీ సులోచనశ్రీనివాస్రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన గుణపాఠం తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రూ.500రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేత, ఆరుగ్యారంటీ పథకాలతో పాటు అర్హులైన అందరికీ ఇండ్ల నిర్మాణం, పెన్షన్లు అందజేస్తామని హామీఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చారని, ఒకేఒక్కసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసి చూపిస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేస్తామాన్నరు. ఎంపీపీ ముద్దసాని సులోచన మాట్లడుతూ ఎమ్మెల్యే బాలకిషన్ దొంగహామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే నాపై,నాభర్తపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్రెడ్డి, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, సర్పంచ్ తుమ్మల అర్చనభగావన్రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కొండాల్రెడ్డి, ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్రెడ్డి, ఉపసర్పంచ్లు ఉప్ప రవీందర్, మందల మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శంకర్, ఎడ్ల సతీష్, ఎడ్ల శ్రీధర్ ,నాయకులు జంగ భరత్గాంధీ, పైడిమల్ల తిరుపతిగౌడ్, ఎడ్ల భద్రయ్య, చర్లపల్లి నర్సయ్యగౌడ్, పబ్బతి గోపాల్రెడ్డి, మందల మహిపాల్రెడ్డి, మందల సంతప్రెడ్డి, పబ్బతి విజయేందర్రెడ్డి, కొత్త మల్లేశం, పదాల చక్రవర్తిగౌడ్, కొల్లూరుస్వామిన రాపాక రాజేశ్వర్, రాపాక సుభాష్, అల్లువెల్లి చింటూ, కనుకుంట్ల శంకర్, కనుకుంట్ల స్వామి, ఎడ్ల సత్యనారాయణ, గుజ్జ ప్రభాకర్, బాబురావు, రవీందర్, నరసింగం, ఎడ్ల ఓదెలు, మహిళలు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండల శాలివాహన సంఘ అధ్యక్షుడిగా నవీన్



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఆదివారం రోజున మండల కేంద్రంలో జరిగిన శాలివాహనుల సమావేశంలో నూతన కమిటీని ఎనుకున్నారు. ఇందులో చిగురుమామిడి మండల శాలివాహన సంఘం అధ్యక్షుడిగా చిగురుమామిడి గ్రామానికి చెందిన నారాయణపురం నవీన్కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా విజ్జగిరి అజేయ్, నారాయణపురం శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా దరికోలు మల్లేష్, నల్లవెల్లి సమ్మయ్య, కోశాధికారిగా నారాయణపురం రమేష్, సోషల్ మీడియా కన్వీనర్గా దరిపెల్లి సాంబరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా దరిపెల్లి స్వామితో బాటుగా కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న శాలివాహన కుల బాంధవులు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం సేవల్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శాలివాహన కుల సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కూలిన ఎల్ఈడీ స్క్రీన్

### - ఇరువురికి గాయాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం సిరిసిల్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కెటిఆర్ రోడ్డు షోకు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ కూలి ఇరువురికి గాయాలయ్యాయి. స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ప్రమాదవశాత్తు కూలడంలో అటువైపు వెళ్తున్న మండల కేంద్రానికి చెందిన ఒక మహిళతో పాటు స్క్రీన్ ఏర్పాటు చేస్తున్న వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. గాయాలయిన ఇరువురికి స్థానికంగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఎల్లారెడ్డిపేట ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. జన సంచారం అధికంగా ఉండే ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ కూలి తృటిలో పెను ప్రమాదం తప్పడంలో బీఆర్ఎస్ నాయకులు ఊపిరిపీల్చుకున్నారు. కెటిఆర్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



# దమ్ము, ధైర్యం ఉంటే కౌశిక్ రెడ్డిపై పోటి చేసి నీ సత్తా నిరూపించుకో

**మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ**

జమ్మికుంట, ప్రభాత వార్త:



పాడి ఉదయనందన్ రెడ్డి నీకు దమ్ము, ధైర్యం ఉంటే పాడి కౌశిక్ రెడ్డి పై పోటి చేసి నీ సత్తా నిరూపించుకోవాలని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు సవాల్ విసిరారు. జమ్మికుంట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి రాజకీయంగా ఎదుగుతున్నాడని, ఈర్ష్య భావంతో వీణవంక గ్రామంలో గొడవలు సృష్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ప్రతి సంవత్సరం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద దసరా పండుగ జరుగుతుందని ఆయన అన్నారు. సమ్మక్క జాతర ఉదయనందన్ రెడ్డి నాన్న అన్నదమ్ములు నలుగురు కాగా కౌశిక్ రెడ్డికి చెందితే మిగిలిన సగభాగంలో వారికి నాలుగు భాగాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సమ్మక్క జాగలో ఎక్కుల భాగం కౌశిక్ రెడ్డిదే అని ఆయన తెలిపారు. సమ్మక్క జాతరను కౌశిక్ రెడ్డి అభివృద్ధి చేయడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. బిసిలను, ఎస్సిలను కౌశిక్ రెడ్డి కొట్టించాడని ఈటల రాజేందర్ కు మద్దతు తెలుపుతున్నానని అసత్య ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈటల రాజేందర్ నీచ చరిత్ర నీకు తెలియదా ఉదయానందన్ రెడ్డి అని సూటిగా ప్రశ్నించారు. ఈటల రాజేందర్ తిప్పారపు సంపత్, ప్రవీణ్ యాదవ్ ను ఎలా హింసించాడో నీకు తెలియదా అని ప్రశ్నించారు. నర్సింగాపూర్ ఎంపిటిసి ని హత్య చేయించిన విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రణవ్ నాకు తమ్ముడు లాంటి వాడు అని చెప్పి సపోర్ట్ చేస్తానని తెరపైకి తీసుకువచ్చి ప్రణవ్‌ను మోసం చేసి ఈటల రాజేందర్ లాంటి నీచమైన వ్యక్తికి ఎలా సపోర్ట్ చేస్తున్నాడో వీణవంక గ్రామ ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. యుప్ టివి కష్టాల్లో ఉందని నరేంద్ర మోడీ సపోర్ట్ తీసుకుని లబ్ధి పొందాలని చూస్తున్నావని అందుకు ఈటల రాజేందర్‌కు సపోర్ట్ చేస్తున్నావని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మనోహర్ రావు, పర్లపల్లి అశోక్, ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార పార్టీ బిఆర్ఎస్, బిజెపిలకు నాయకులు జలక్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, అప్పాల రవి, నాగపూరి శ్రీనివాస్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ బిసి అధ్యక్షులు ఎగ్గేటి సదానందం, ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపు పెట్టుకొని మాట్లాడాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బయ్యపు మనోహర్ రెడ్డి తన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. మనోహర్ రెడ్డి పార్టీలు మారుతూ మెప్పు కోసం కోరుకంటి చందర్‌పై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని వారు హెచ్చరించారు. ఒకప్పుడు మక్కాన్‌సింగ్‌ను నోటికి వచ్చినట్లు మాట్లాడిన మనోహర్ రెడ్డి పార్టీ మారిన వెంటనే మక్కాన్‌సింగ్ మంచి వాడని, దేవుడని అనడం మండలంలోని ప్రజలు గమనిస్తున్నారని వారు హెచ్చరించారు. శ్రీధర్‌బాబు వద్ద మొఖం చెల్లక మక్కాన్‌సింగ్ వద్దకు వెళ్లి పార్టీలో చేరడం జరిగిందని, ప్రస్తుత పరిస్థిత పరిస్థితుల్లో మక్కాన్‌సింగ్ పార్టీలోకి వచ్చే వారిని ఎవరినీ కాదనే పరిస్థితుల్లో ఉన్నాడు కాబట్టి మనోహర్ రెడ్డి చేరికపై అభ్యంతరం చెప్పలేకపోయారని, ఎన్నికల తరువాత ఇదే మక్కాన్‌సింగ్ మనోహర్ రెడ్డిని ఏ స్థాయిలో ఉంచాలో ఆస్థాయిలో ఉంచుతాడని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రానున్న రోజుల్లో పద్ధతి మార్చుకోకపోతే ఈ రాజకీయానికి మేము అడ్డుగా నిలుస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో కేశోరాం సీనియర్ కార్మికుడు, మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ముల్కాల కొంరయ్య, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, పుట్నూర్ ఎస్సీ సెల్‌నాయకుడు పున్నం సాగర్, బసంతనగర్‌కు చెందిన బడుగు మహేందర్, గంధం ఆంజనేయులు, ఈసాలతక్కళపల్లికి చెందిన నెరువట్ల తిరుపతితోపాటు గద్వాల నరేష్, తిరుపతి తదితరులున్నారు.

## అభివృద్ధిని చూసి కౌశిక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఓటర్లను కోరారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్దతుగా గడపగడపకు ఎన్నికల ప్రచారం చేశారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ దేశిని రాధ సదానందం గడపగడపకి తిరుగుతూ సిఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలు తెలియజేసి కారు గుర్తుకి ఓటు వేసి పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు దాస్యపు వెంకట నర్సయ్య, బుర్ర అజయ్, నరెడ్ల రాజేశం, మహిళలు అధ్యక్షులు ఎండి. ఖదీర్, శ్రీకాంత్, రుస్తుం, దయాసాగర్, జాన్, రాజేందర్, వంశీ, శ్రీలత, అనిత, వనిత తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం

మహముత్తారం, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని పెగడ పల్లిలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అదే విధంగా బోర్ల గూడెంలో ఈవీఎంపై కాంగ్రెస్ సెక్రటరీ తూటి భాస్కర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో యూత్ ప్రసిడెంట్ జాటోత్ వంశీరాజ్, మహముత్తారం మండల ఉపాధ్యక్షుడు రాజు నాయక్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు వావిల్ల విజయ లక్ష్మీ, ప్రేమ్‌నగర్ సర్పంచ్ రమ్య బాయి, సీనియర్ నాయకులు కేతేర్ల పోచన్న లిచ్చఎరామ్, పోరిక మోలిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కమలాపూర్, ప్రభాత వార్త:



అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈ ఎన్నికల్లో 80 ఏళ్ళు పై బడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే హోం ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో గ్రామ ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన చేశారు. ఓటు హక్కు వినియోగంపై వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిచే ఫిర్యాదు చేసి బాధ్యత గల పౌరుడినని చాటుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య, గ్రామ పాలకవర్గం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రచారం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ చేతి గుర్తుకు ఓటు వేయమని ఓటర్ల నుండి ఓటు అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని, ప్రజలంతా కాంగ్రెస్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందని ప్రతి ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక రాజు, భాషబోయిన రమేష్, కొండపాక మనీష్, పాక అశోక్, కుమ్మరి ప్రశాంత్, ఆలప్ప, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం మూడవరోజు పవిత్రోత్స వాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్యారాధన, చతుష్టానార్చన, మూలమంత్రహోమం, నిత్యపూర్ణాహుతి, మూల మూర్తులకు పంచవింశతి కలశస్థాపన, తిరుమంజనం చతుసా ్ర్చన, నిత్యహోమం, తీర్థప్రసాదగోష్టిలు నిర్వహించారు.

# జనగామలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సిపిఐ ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిపిఐ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలుపు కోసం సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ జనగామ గ్రామంలో ప్రచారం నిర్వహించిన అనంతరం సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనకరాజు, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పది సంవత్సరాలు ప్రజలకు, కార్మికులకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కెసిఆర్ కుటుంబం, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అభివృద్ధి చెందారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ పాలన వల్ల లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకున్న నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి లేకుండా పోయిందని వారు విమర్శించారు.. మూడవసారి బిఆర్ఎస్ గెలిస్తే ముప్పేనని వారు తెలిపారు. జనగామలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలని, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తొడుపునూరి రమేష్ కుమార్, సంబోదు కొమురయ్య, మాటేటి శంకర్, బోడకుంట కనకయ్య, కల్వల జగన్, శనిగల శ్రీనివాస్, పడాల కనకరాజు, వై.లెనిన్, ఎర్రల రాజయ్య, జనగామ ఎల్లస్వామి, జనగామ బొడ్డు నారాయణ, చెలుకల శ్రీనివాస్, జనగామ శివ, సుంకరి ఎల్లయ్య, జనగామ బొడ్డు వెంకటి తదితరులున్నారు.

## సొంతగూటికి చేరుకున్న యువకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన యువకులు ఇటీవల బిఆర్ఎస్‌లో చేరగా, ఆదివారం తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. మండల కేంద్రానికి చెందిన పెయ్యాల సాయికిరణ్, అలవేన మధూకర్, కాశగాని చందుతోపాటు పది మంది యువకులు ఆదివారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జగన్మోహన్ రావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, గాదం శ్రీనివాస్, అనుము సమ్మయ్య, మల్యాల రాజయ్య, సముద్రాల శశిధర్, చొప్పరి సంపత్, బుచ్చం రావు, తాటిపాముల శంకర్, రామస్వామి, బాలు తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### - సాగర్ జీ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన హన్మజీపేట ఉప సర్పంచ్ జంకే మధు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామ ఉప సర్పంచ్ జంకే మధుతోపాటు 50 మంది బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్యక్షతన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు చెన్నమనేని విద్యాసాగర్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉప సర్పంచ్ జంకే మధు మాట్లాడుతూ బిజెపి వేములవాడ అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి తమ గ్రామం నుంచి మెజారిటీ దిశగా తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, బిజెపి బూత్ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## గోదావరిఖని టూటౌన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం సిపి రెమా రాజేశ్వరీ సూచనలతో గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస్ ఆదేశాలతో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి వివేకనందా స్టార్చ్ మీదుగా తెలటంగాణ చౌరస్తా, షిర్కే బస్టాండ్ సెంటర్‌లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా సిఆర్‌పిఎఫ్ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సూరం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు పోలీసు వారి నియమ, నిబంధనలు, సూచనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, కమాన్‌పూర్ ఎస్ఐ బేతి రాములు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, ప్రవీణ్, రాంచందర్, మల్లేష్, ఇమ్రోజ్‌తోపాటు సర్కిల్ పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ పురగిరి క్షత్రియ సంఘం( పెరిక) సర్వసభ్య సమావేశం రాష్ట్ర నాయకులు లగిశెట్టి చంద్రమౌళి, బత్తుల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ పెరిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కందుల నరహరి, అధ్యక్షులుగా మండ సాయి ప్రణీత్, ప్రధాన కార్యదర్శిగా దుండే ప్రశాంత్, కోశాధికారిగా రావుల సందీప్ కుమార్‌ను ఎన్నుకున్నారు. నూతన సభ్యులు మాట్లాడుతూ కుల అభివృద్ధి పాటుపడుతామని, కుల సంఘాలు అందరూ కలిసికట్టుగా ఉండి సంఘం అభివృద్ధికి పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కర్రె రాజేశం, ఎంబాడి పోచన్న, ముద్దసాని అభిలాష్, గొర్ల సత్యనారాయణ, కిలిశెట్టి సాయికృష్ణ, దొమ్మేటి రవి కిరణ్, పాత రాజుల రాజయ్య, మీస సత్తయ్య, గోపతి కుమార్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## 30వ డివిజన్‌లో బొమ్మక రాజేష్ ఇంటింటి ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బొమ్మక శైలజ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. గతంలో తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. ఈసారి ఎన్నికైన కార్పొరేటర్ స్థానికంగా ఉండని కారణంగా ఏ ఒక్కరికి అందుబాటులో ఉండటం లేదని ఆయన తెలిపారు. ఈ సారి రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని బొమ్మక శైలజ రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కొలిపాక మల్లయ్య తదితరులున్నారు.

## 28, 35వ డివిజన్‌లో కోరుకంటి ఉజ్వల ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 28, 35వ డివిజన్‌లో ఆదివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలకు రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధిని వివరించారు. రామగుండం నియోజక వర్గంలో గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే చందర్ ఎంతగానో అభివృద్ధి చేశారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాధం విజయానందు, పాముకుంట్ల భాస్కర్, నాయకురాలు నూనెలతా మోహన్ తదితరులున్నారు.

## పుట్ట మధు గెలుపునకు తాపీ మేస్త్రీ సంఘం ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపునకు ముత్తారం మండల తాపీ మేస్త్రీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుణహరి రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట మధు గెలుపు కోసం తాపీ సంఘం సభ్యులం ఏకమై గెలుపునకు సహకరిస్తామని అధ్యక్షుడు కోలాని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తాపీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో టిఆర్ఎస్.. కాంగ్రెస్ శ్రేణుల బాహాబాహి

**-పెద్దిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణుల యత్నం -కాంగ్రెస్ దౌర్జన్యం చేస్తుందంటూ బిఆర్ఎస్ శ్రేణుల మండిపాటు -గ్రామంలో కేంద్ర బలగాల ప్రహార**





**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు బాహాబాహికి దిగిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఆదివారం రాత్రి నెలకొంది. నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సాయంత్రం ఎన్నికల ప్రచారం గ్రామంలో నిర్వహించనున్నారు. ఇందుకు ఆ పార్టీ శ్రేణులు సమయత్తమై ప్రచార ఏర్పట్లాలో నిమగ్నమయ్యారు.

**-అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణుల యత్నం..**

కాగా విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే పెద్ది ప్రచారాన్ని అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు పోటీగా ఆ పార్టీ శ్రేణుల తమ ప్రచార రథాలను తిప్పారు. గ్రామానికి రాకుండా, అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ఎలా ప్రచారం చేస్తారని కాంగ్రెస్ శ్రేణులు నిలదీసేందుకు సిద్ధమయ్యారు. బొడ్రాయి వేడుకల సందర్భంగా పైసా సాయం చేయని ఎమ్మెల్యే ఎలా కొబ్బరికాయ కొడుతారంటూ వారు అక్కడే ఉండిపోయారు.

**-ఇరుపార్టీ శ్రేణుల బాహాబాహీ..**

కాగా ప్రచారం నిమిత్తం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది గ్రామానికి చేరుకున్నారు. తమ యొక్క కార్యకర్తలు, అభిమానులతో బొడ్రాయి వద్దకు వెళుతుండగా అక్కడే ఉన్న కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు. ఇందుకు ప్రతిగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిఘటించారు. దీంతో కొంత సేపు ఇరుపార్టీలు గొడవకు దిగడంతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యకర్తలు అండగా నిలువడంతో ఎమ్మెల్యే పెద్ది బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి వెనుదిరిగారు.

**-కాంగ్రెస్ దౌర్జన్యం చేస్తుందంటూ టిఆర్ఎస్ శ్రేణుల మండిపాటు..**

కాంగ్రెస్ శ్రేణులపై టిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. అభివృద్ధిని పట్టించుకోక ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. బొడ్రాయి ఏ ఒక్కరికి కాదని ప్రజలందరిది అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వమే గ్రామానికి రోడ్డు మంజూరి చేయించిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

**-పోలీసుల రంగప్రవేశం..**

అప్పటికే గొడవ జరుగుతుందనే ముందస్తు అనుమానంతో ఎస్ఐ మహేందర్ గ్రామానికి చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షించారు. అదే క్రమంలో నెక్కొండ సిఐ హతీరామ్, ఎస్ఐ, సిబ్బందితో అక్కడికి చేరుకొని పటిష్ట బందోబస్తు నిర్వహించారు. గొడవకు దిగిన వారందరిని చెదరగొట్టారు. అనంతరం సిఐ ఆదేశాలతో కేంద్ర బలగాలు గ్రామంలోకి ప్రవేశించాయి. గ్రామంలో రాత్రంతా బలగాలు ప్రహారకాస్తున్నాయి. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలు ఇలా ఉద్రిక్త వాతావరణంలో జరగడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**మహబూబాబాద్, నవంబర్26, ప్రభాతవార్త**



మహబూబాబాద్-గుండ్రాతిమడుగు రైల్వే ట్రాక్‌పై రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. రైల్వే జీఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం కురవి మండలం చంద్రుతండాకు చెందిన భూక్య సిద్దు(19) తన స్నేహితులు విష్ణువర్ధన్‌తో కలిసి మహబూబాబాద్‌కు బైక్‌పై వచ్చి రైల్వేట్రాక 437/25-27 లైన్ పై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనుకనుండి భగత్‌కికోటి ఎక్స్‌ప్రెస్ వెనుకనుండి తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా మృతుని తండ్రి పిర్యాదు మేరకు అతని స్నేహితులు విష్ణువర్ధన్, గుగులోతు శివ గ్రామం చందర్యాతండాకు చెందిన వారిపై అనుమానం ఉందని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా చేసి కేసును మహబూబాబాద్ పోలీస్‌లకు బదిలీ చేశామని పెర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి చేయూత నందించారు. కాలనీకి చెందిన బాకి రాములు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సదయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. వీరి వెంట శ్రావణ్‌కుమార్, వెంకన్న, అల్లిబాబు, సాంబయ్య, సౌరబ్, సాంబరాజు,

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని మహబూబ్‌నగర్ మైలారం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్, దొమ్మటి శ్రీనివాస్‌లు ఆదివారం పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు

**నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త**



నెక్కొండ పిఎస్ పరిధిలోని నెక్కొండ, అలంకానిపేట, తోపనపల్లి, వెంకటాపురం గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో సిఐ హథీరాం, నెక్కొండ ఎస్ఐ జానీపాషా నెక్కొండ, పోలీస్‌సిబ్బందితో కలిసి రాభోయే జనరల్ ఎలక్షన్స్ దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కవాత్ కార్యక్రమం నిర్వహించారు.

## బిజెపికి గటిక రాజీనామా

**నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ తన అనుచరులతో ఆదివారం బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో బలమైన బీసీ నేతగా పేరున్న అజయ్ రాజీనామా చేయడంతో రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతుంది. ఆయనతో పాటు



రాజీనామా చేసిన వారిలో వడ్డె సురేష్, అనుముల దర్మారెడ్డి, వీరస్వామి, సొల్లేటి రవి, సంజీవ, సారయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ కళాశాల విద్యార్థిని

**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు మండలంలోని అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బానోతు సీత మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకుందన్నారు. జిల్లా స్థాయిలో సత్తాచాటి బహుమతి అందుకుంద న్నారు. ఈ మేరకు కోచ్ తోట రాంబాబు విద్యార్థిని అభినందించారు. కాగా త్వరలో విద్యార్థిని అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుంద న్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యా యులు గుగులోతు శంకర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, సంతోష్‌కుమార్, శృతి తదితరులు అభినందించారు.

## రిటైర్డ్ హెడ్ మాస్టర్ హనుమంతరావు మృతి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ వంగవీటి హనుమంతరావు (79) ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు. హనుమంతరా వు హుజూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘానికి అనుబంధంగా ఉన్న ఆవోపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రతి సంవత్సరం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, మహిళలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో ఆయన ఎప్ప ుడు ముందున్నారు. హనుమంతరావు మృతిపట్ల పట్టణఆర్యవైశ్య సంఘం, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం వారు సంతాపం వ్యక్తం చేశారు.

## జైవీర్‌రెడ్డికి విరాళం అందజేసిన విద్యార్థి

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హాలియా మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తుండగా మున్సిపాలిటీకి చెందిన చింతల నిహాన్‌రెడ్డి 3వ తరగతి తన కిడ్డి బ్యాంక్‌లోని 3వేల రూపాయలను జైవీర్‌రెడ్డికి విరాళంగా అందజేశారు.

## అయ్యప్ప స్వాములకు కొనసాగుతున్న నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన ఆదివారం సైతం కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబ్బి ల్లి మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుర్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాధం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త




ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ దేవేందర్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో తూప్రాన్‌పేట, మల్కాపురం, కైతాపురం, ధర్మోజిగూడెం, యనగంటితండా, పీపల్‌పహాడ్, అల్లాపురం, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో ఆదివారం ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో మునుగోడు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులుగౌడ్, 207బూత్‌కమిటి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జనరల్ అబ్జర్వర్ బాలసుబ్రమణ్యం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కె.బాలసుబ్రమణ్యం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు కలిగిన పంతంగి, ఎస్.లింగోటం, నేలపట్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రలను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా తూప్రాన్‌పేట గ్రామంలో పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్(80+) ఓటర్స్ హోం ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీలా ్దర్ ఎస్.హరికృష్ణ, సిఐ దేవేందర్, ఎస్ఐ యాదగిరి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు తదితరులున్నారు.

## 108 తణఖీ చేసిన జిల్లా అధికారి

బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త



బీబీనగర్ అంబులెన్స్‌ను యాదాద్రి జిల్లా ఇఎంఇ శివరాం ఆదివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. 108 వాహణంలోని రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఎమర్జెన్సీ సమయంలో 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇఎంఇ అధికారి శివరాం, ఎంఎంటి రవికుమార్, యాదగిరి, పైలెట్ సాగర్, నాగరాజు తదితరులున్నారు.

## అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాదానం

కట్టంగూర్, నవంబర్ 25, ప్రభాతవార్త



అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాగొప్పదని శ్రీసాయిమణికంఠ దేవాలయ పూజారి డాక్టర్ కోటారు సత్యనారాయణశర్మ,ఆలయ గురుస్వామి వంగూరి లక్ష్మయ్యస్వామి(పూలగురుస్వామి)లు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు,సామాజిక సేవాతత్పరులు యర్కల పద్మావతి సత్తయ్య దంపతులు, వారి పెద్దకుమారుడు యర్కల విజయ్‌కుమార్‌గౌడ్-పూజితల పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా ఆలయ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగివుండాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్పభక్తులు కొంపెల్లి నర్సింహగౌడ్ గురుస్వామి,ఐతగోని నర్సింహస్వామి, పెద్దఎత్తున అయ్యప్ప,శివస్వాములు, కట్టంగూర్ కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు వీరేశంగౌడ్ రేణుక దంపతులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో జ్వాలా తోరణం

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయం, షిర్డిసాయిబాబా మందిరం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని జ్వాలా తోరణ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు జా ్వలాతోరణంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతో జ్వాలా తోరణ కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో చేపట్టారు. జ్వాలా తోరణం కింది నుండి భక్తులు తిరిగారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు జ్వాలా తోరణ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి స్వామి వారికి నూనెను సమర్పించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మండలంలో బిఆర్ఎస్ ప్రచారం


నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



కోదాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం మండలంలోని చాకిరాల, నారాయణపురం, వేణుగోపాలపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, నడిగూడెం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు జరగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసిందన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ తహసీల్దార్‌గా శ్రీనివాసులు భాధ్యతల స్వీకరణ


మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త



మర్రిగూడ మండల తహసీల్దా ్దర్‌గా బక్క శ్రీనివాసులు ఆదివారం ఉద్యోగ భాధ్యతలను స్వీకరించారు. ఈయన మహబూబ్‌నగర్ జిల్లా నుండి జడ్చర్ల మండలం నుండి బదిలీపై మర్రిగూడకు వచ్చారు. గత మూడు నెలల క్రితం ఇక్కడ పనిచేసిన మహేందర్‌రెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. గత మూడు నెలలుగా తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండడంతో శ్రీనివాసులును అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆలస్యంగానైనా ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దు

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్




**ధర్మపురి, ప్రభాతవార్త :**
అబద్దపు హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌పార్టీ హామీలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఆవుల శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి ధర్మపురి బారాసా పార్టీ కార్యాలయంలో ఆదివారం మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో తమ పార్టీలో చేరారు. అలాగే దొంగతుర్తి గ్రామానికి చెందిన పలువురు యాదవులు, ధర్మపురి మండలం దొంతాపూర్, నేరెళ్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు మంత్రి సమక్షంలో పార్టీలో చేరగా వారికిపార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలామంది యువకులు బారాసా పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, దీంతో కాంగ్రెస్ బిజెపిలకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కేవలం బారాసా పార్టీతోనే సాధ్యమవుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు పాలించిందని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడిన కష్టాలు ఎప్పటికీ మర్చిపోరని, ఓటు వేసే సమయంలో కాంగ్రెస్‌పార్టీకి గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి రాకముందే పదువుల కోసం కొట్లాడే కాంగ్రెస్‌ను రాష్ట్రప్రజలు నమ్మరని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల పక్షపాతి అని, బారాసా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళ్తుండగా, తిరిగి బారాసకే మద్దతు తెలుపాలని కోరారు. ప్రజలు ఓటు వేసే ముందు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బారాసా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



# కాంగ్రెస్‌తోనే రాష్ట్ర ప్రజలకు ధీమా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి, ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ప్రజలకు ధీమా ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల వెంట ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బారాసా ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక యువకులు నిరుద్యోగులుగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో మంత్రి సమక్షంలో పలువురు చేరిక

**పెగడపల్లి - ప్రభాతవార్త :**
అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో మద్దులపల్లి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సాయిల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కంబల్ల సతీష్, బొడపట్ల అనీల్, కంబల్ల తిరుపతి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షములో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు గుర్రం తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కంబల్ల తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ వెల్మ సత్యనారయణ రెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ సాయిని ఎల్లయ్య, యూత్ మండల అధ్యక్షులు సోల్లేటి సంతోష్ ఉన్నారు.



# అభివృద్ధి చేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలి



బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్, ప్రభాతవార్త :**
అధికార దాహంతో కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ, అబద్దాలు చెప్తున్నారని, వారి మాయమాటలు నమ్మితే గోసపడతారని, వాళ్లను నమ్మవద్దని అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ప్రజలు కట్టం కట్టాలని ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపెల్లి, కిషన్‌రావుపేట, సంకెనపల్లి, పైడిపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారంటీ లేని పార్టీ ఆరు గ్యారంటీలు ఇచ్చిన 60 గ్యారంటీలు ఇచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్ స్థానంలోనే ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కెసిఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, బిసి బంధు, మైనార్టీ బంధు, కెసిఆర్ కిట్, జిల్లాకు మెడికల్ కాలేజి, గురుకుల పాఠశాలలను బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. అలాగే మండలంలో 11 గ్రామాలకు నీరందించే అందుకు మేడారం చెరువు నుండి రూ.12.30 కోట్లతో గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. దీనివల్ల ఈ గ్రామాలు సస్యశ్యామల మౌవుతాయని ప్రజలను తెలిపారు. మళ్లీ బిఆర్ఎస్‌కు ఓటువేస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా ఉండాలని కోరారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిఎం కెసిఆర్ దళితబంధు పథకాన్ని హుజురాబాద్ తరహాలో ధర్మపురి నియోజకవర్గంలో అందరికీ ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూనమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి దొరిశెట్టి వెంకటయ్య, సర్పంచులు బోడకుంటి రమేష్, మెరుగు కొమురయ్య, ముల్కల గంగారాం, గంగుల నాగేష్, ఎంపిటిసి పెద్దూరి హారికభరత్, మూగల రాజేశ్వరి, సత్యం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు గంద్ర నర్సింహారావు, పొనుగోటి విజయరంగారావు, రామోహ్మన్‌రావు, చుక్క శంకర్‌రావు, బోగె రాజయ్య, అల్లునూరి సత్యం, కుమ్మరి వెంకటేష్, కల్లు నారాయణ, అన్నమనేని సత్యనారాయణరావు, వెంకటేశ్వరావు, గజేంధర్‌రావు, పూదరి రాజేంధర్, నైనాల అజయ్, నైనాల మల్లారెడ్డి, గౌరు తిరుపతి, పులి ఎల్లయ్య, బోగే ప్రేమ్‌సాగర్, తళ్లపల్లి సత్యనారాయణ, తరాల చంద్రయ్య, తరాల తిరుపతి, పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్, మహిళ సంఘం అధ్యక్షురాలు సింధూజరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఉపాధ్యాక్షులు గుండ జగదీశ్వర్, రంగు తిరుపతిగౌడ్, గాజుల బానిష్, బొడ్డు సంతోష్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచ్‌లు పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం

**రుదర్ంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆదివారం వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్‌మంజుల దంపతులు, సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేధికపై ఉత్సవమూర్తులను ఉంచి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించారు. స్వామివారికి కట్న కానుకలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నేడు(సోమవారం) తిరునాళ్ల, మహాఅన్నదానం నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో రానున్న క్రమంలో వారిక ఎలాంటి అసౌకర్యాలు కలుగకండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్ తెలిపారు. స్వామివారిని లక్ష్మీనరసింహరావు సతీమణి సునీల, కూతురు నిహారిక, ఎంపీపీ స్వంరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టరర్ ఆకుల గంగారం, ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యకమ్రంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొనారు.



# కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ సిఎం కెసిఆర్

## బిజెపిపై ఒక్క మాట మాట్లాడని వైనం

## అనర్గళంగా 40 నిమిషాలు మాట్లాడిన సిఎం కెసిఆర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
శాసనసభ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ కాంగ్రెస్‌పై విరుచుకుపడగా బిజెపిపై ఒక్కమాట మాట్లాడకపోవడంతో సభకు వచ్చిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గీత విద్యాలయం గ్రౌండ్‌లో ఆదివారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఎం కెసిఆర్ 45 నిమిషాలు అనర్గళంగా మాట్లాడారు. మధ్యాహ్నం 2.30కి సభస్థలి చేరుకున్న సిఎం కెసిఆర్ 2.30 నుండి 3.20 నిమిషాల వరకు అనర్గళంగా 40 నిమిషాలు స్పీప్ ఇచ్చారు. ఈ స్పీచ్‌లో సిఎం కెసిఆర్ కాంగ్రెస్‌పైనే ఎక్కువ విమర్శలు చేశారని, బిజెపిపై ఒక మాట మాట్లాడలేదని సభ పూర్తయిన అనంతరం ప్రజలు చర్చించుకున్నారు. సిఎం కెసిఆర్ సభలో మాట్లాడుతున్నంత సేపు సభకు వచ్చిన ప్రజలు చప్పట్లతో జై కెసిఆర్, జైజై కెసిఆర్ అని నినాదాలు చేశారు. సిఎం కెసిఆర్ సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని పేరు తీయగానే జై సంజయ్, జైజై సంజయ్ అని నినాదాలు చేశారు.



# ఇసుక మాఫీయాతో విధ్వంసమైన మంథని నియోజకవర్గం

## ప్రాజెక్టుల పేరుతో ఇసుకను దోచుకున్నవాళ్లకు బుద్దిచెప్పాలి

## పదేళ్లలో ఒక్కరికి కూడ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదు

### కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

ఇసుక మాఫియాతో మంథని నియోజకవర్గం పూర్తిగా విధ్వంసమైందని ఇసుక మాఫీయా డబ్బులతో నేడు ఎన్నికల్లో ఓట్లు కొనటానికి అధికార పార్టీ వారు వస్తున్నారని ఇలాంటి వారికి ఎన్నికల్లో తగిన విధంగా బుద్దిచెప్పాలని అదేవిధంగా గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని మండలంలోని దర్మారం, బిట్టుపల్లి, గోపాల్‌పూర్, చిన్నఓదాల, రచ్చపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో ప్రజలు, మహిళలు మంగళహారతులో నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫీయ అవతారం ఎత్తారని దీనితో నియోజకవర్గంలోని రోడ్లు ధ్వంసమై పోవటంతో పాటు అనేక మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసాయన్నారు. మానేరు నదిపైన నిర్మించిన చెక్‌డ్యాంలు నాణ్యతా లోపంతో ఉండటంతో అవి వరదలకు కొట్టుకపోయాయని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోపాల్‌పూర్, చిన్నఓదాల, పెద్దఓదాల గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల్లో పంటలు కొట్టుకపోవటంతో పాటు ఇసుక మేటలు వేసి పనికి రాకుండా పోయాయన్నారు. ప్రభుత్వం ననుండి ఏలాంటి నష్టపరిహారం అందలేదన్నారు. ఇసుక మాఫీయాలో సంపాదించిన డబ్బులను నేడు ఎన్నికల్లో ఖర్చుచేసి ఓట్లు కొనుక్కొకవటానికి అధికాపార్ట్ వారు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలను మంథని నియోజకవర్గంలో ప్రశి ్నంచిన వారిపైన భౌతికదాడులు చేస్తూ నడిరోడ్డుపైన కిరాతకంగా హతమారుస్తున్నారని ఆయన అనా ్నరు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కొత్తగా ఎవరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 9రకాల నిత్యవసర సరుకులు బంద్ చేశారన్నారు. రేషన్‌దుకాణాలు కేవలం బియ్యం దుకాణాలుగా మారాయన్నారు. రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమం దరిచేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అవినీతి మయమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్ట్ అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. అదేవిదంగా కాం గ్రెస్ ప్రభుత్వంలో సబ్సిడీ ఇచ్చే విదంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటంచిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, శశిభూషణ్‌కాచే, మాజీ సర్పంచ్‌లు జనగామ రత్నదీప, నాగుల రాజయ్య, చంద్రు రాజమల్లు, నాయకులు నూకల బానయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# బీజేపీకే మాదిగల మద్దతు-ఆరేపల్లి మోహన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## దేశఅభివృద్ధి నరేంద్రమోడీతోనే సాధ్యం

## ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

దేశ ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ కోసం సానుకూలంగా స్పందించి, మాదిగ జాతి బిడ్డల అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చిన బీజేపీ పార్టీకే మాదిగ బిడ్డలు మద్దతు తెలపాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ తెలిపారు. ఆదివారం బీజేపీ మండల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్లో నియోజకవర్గ స్థాయి మాదిగల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని ఆపార్టీ అధినేతలతో పలుమార్లు వేడుకున్న స్పందించకపోవడం కాకుండా, మాదిగ జాతి బిడ్డలపై చిన్నచూపు చూశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగ బిడ్డలపై చిన్నచూపు చూస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ 50ఏళ్ల పాలనలో మాదిగజాతి బిడ్డలు అభివృద్ధి చెందలేదన్నారు. దేశప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ చేపడతానని సానుకూలంగా స్పందించి, ఎస్సీ వర్గీకరణను చేపట్టి మాదిగబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగబిడ్డల అభివృద్ధికి కృషిచేసే బీజేపీ పార్టీకే మద్దతు తెలపాలని కోరారు. బీజేపీ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌కు నియోకవర్గ ప్రజలు, మాదిగబిడ్డలు మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మానకొండూర్ ప్రజలకు ఆరెపల్లి మోహన్ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. మరొక్కసారి బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌కు ఓటేసి గెలిపిస్తే, నియోకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బిఎస్‌పి అభ్యర్థి వాహనాలపై దాడి

## - పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ వాహనాలపై ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. చందుర్తి మండల కంద్రంలో పర్యటిస్తున్న గోలి మోహన్ వాహనాలపై దాడి చేసి రెండు కార్లను ధ్వంసం చేశారు. మండల కేంద్రంలో ఓ కార్యకర్తను పరామర్శించడానికి వచ్చిన గోలి మోహన్ కారుపై దాడి చేసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా గోలి మోహన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బిడ్డ అయిన తాను బిఎస్‌పి పార్టీ నుంచి పోటీ చేస్తుండగా, తనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ గుండాలు ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్తుండగా తమ వాహనాలపై దాడి చేశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుండగా, అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతో చిల్లర మల్లర దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. వేములవాడ నియోజక వర్గం దొరల అడ్డా కాదని, ఇది ఒక బిసిల అడ్డా అని, నాలాంటి వారిపైన దాడి చేయడం బిసిల మీద దాడి చేసినట్టేనని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో దొరలకు బుద్ధి చెప్పాలని అన్నారు. తనపై జరిగిన దాడి నియోజక వర్గ ప్రజల మీద జరిగిన దాడిగా పరిగణిస్తామని అన్నారు. దాడి సంఘటనపై అభ్యర్థి గోలి మోహన్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేశారు. ఈ దాడి సంఘటనపై చందుర్తి పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిట్టుపల్లి గ్రామ యువకులు



**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం ఏఐసిసి కార్యదర్శి మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన గువ్వల పురుషోత్తం, గువ్వల వెంకటేష్, గువ్వల నరేష్, గువ్వల రవితేజతో పాటు పలువురుకాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శ్రీధర్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాం గ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపుకోసం తాము అంకితభావంతో కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్ట్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, గ్రామశాఖ అద్యక్షుడు పోగుల మహేందర్, గువ్వల రాయమల్లు, పూదరి సర్వేష్, పోగుల సాగర్, వేలు ్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కమలం వీడి కారెక్కిన బిజెపి నాయకులు

**మంథని - ప్రభాతవార్త**

బిజెపి మండల నాయకులు ఆదివారం ఆపార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు వారికి పార్ట్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి మంథని మండల ఇంఛార్జీ తోట మదూకర్, ప్రధానకార్యదర్శి ఆరె ఓదెలు, శక్తి కేంద్రం ఇంఛార్జీ జెట్టి శంకరయ్యతో పాటు పలువురు ఉన్నారు.

# ఆశీర్వదించండి సేవకుడిలా పనిచేస్తా

## పల్లెల్లో బీజేపీ జోరుగా ప్రచారం-బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ మండల కేంద్రంలో అలాగే తిమ్మాపూర్ మండల పరధిలోని మల్లాపూర్, మన్నెంపల్లి, రామకృష్ణకాలనీ, పోలంపల్లి గ్రామాలలో మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ ఇంటింటా తిరుగుతూ జోరుగా ప్రచారం చేశారు. గ్రామాల్లోకి వచ్చిన ఆయనకు కార్యకర్తలు, మహిళలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ దొంగహామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు, పల్లెల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. మానకొండూర్ మీబిడ్డ ఆరేపల్లి మోహన్‌కు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి బీజేపీ పార్టీకి మద్ధతు ఇచ్చి గెలిపించాలని కోరారు. బీజేపీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల



# ప్రధాని మోడీ రాక పట్ల పటిష్ట బందోబస్తు

**- వివరాలు వెల్లడించిన పోలీసు కమీషనర్ అభిషేక్ మహంతి**



**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాక సందర్భంగా పట్టిష్ట బందోబస్తు, నిషేధ ఆజ్ఞలు అమలు చేస్తున్నట్లు పోలీసు కమీషనర్ అభిషేక్ మహంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్, ఏయిర్ క్రాఫ్ట్‌లు స్థానిక ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నుండి 12 కిలోమీటర్ల పరిధి వరకు, స్కై ఎయిర్ బెలూన్‌లు, 1 కిలోమీటర్ పరిధి వరకు వినియోగాన్ని నిషేధించడం జరిగిందని కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు నేడు ఉదయం 6 గంటల నుండి రేపు ఉదయం 6 గంటలు అమల్లో ఉంటాయని తెలిపారు.

## కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా

**- కాంగ్రెస్ హయంలో కాలిన మోటర్లు-పేలిన ట్రాన్స్‌ఫార్మర్లు**
**- గంభీరావుపేట రోడ్‌షోలో మంత్రి కెటిఆర్**



**గంభీరావపేట, ప్రభాతవార్త:** రైతులకు 24 గంటల కరంట్ ఇచ్చే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం కావాలా లేక రైతులకు మూడు గంటల కరంట్ సరిపోతుందన్న కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కెటిఆర్ అన్నారు. ఎన్నికలలో భాగంగా ఆదివారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014కు పూర్వం కాంగ్రెస్ హయంలో కాలిన మోటర్లు, పేలిన ట్రాన్స్‌ఫార్మర్లతో కరంట్ లేక రైతులు ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ మనం ఆగం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరంట్ సరిపోతుందని, కర్నాటక ఉప ముఖ్యమంత్రి వచ్చి ఆరు గంటల కరంట్ సరిపోతుదని చెప్పడాన్ని ప్రాంత రైతులు ఆలోచించాలని కోరారు. అధికారంలో ఉన్న కర్నాటక రైతులు కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చెంపలేసుకుంటున్నారని అక్కడ అమలు చేయని కాంగ్రెస్ హామీలు ఇక్కడ ఏమి అమలు చేస్తారని మండిపడ్డారు. ఎర్రటి ఎండల్లో ఎగువ మానేరు ప్రాజెక్టు మత్తడి దూకి ప్రాంత రైతుల కళ నేరవేర్చిన ఘన టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలకు అదుబాటులో ఉండి చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేస్తానని 30న జరిగే పోలింగ్‌లో ప్రతీ ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి భారి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, మండల,పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, వెంకటియాదవ్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల పాలిట ఆశాజ్యోతి సిఎం కేసిఆర్

**- సిఎం కెసిఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం**
**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తూ, పేదల పాలిట ఆశాజ్యోతిగా సిఎం కెసిఆర్ నిలిచారని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29, 37వ డివిజన్‌లో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళహారుతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను, అదేవిధంగా బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం చీకటిమయమైందని అన్నారు. ఎటువంటి సంక్షేమ లేకుండా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్ తదితర పథకాలు అమలు చేశారని అన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో వారసత్వపు హక్కును పునరుద్ధరించిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని ఆయన అన్నారు. అంతేగాకుండా రామగుండం నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. స్థానిక ప్రజానీక ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇంత గొప్ప పాలన అందిస్తున్న సిఎం కెసిఆర్‌ను రాబోయే ఎన్నికల్లో మద్ధతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని అన్నారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణు, నాయకులు సిరికొండ విజయ్, చెలకలపల్లి శ్రీనివాస్, సురేష్, నూనె శరత్, నీలారపు రవి, పర్లపల్లి బాబు, మైస రవి, ఎంటి బాబా, రవి, శ్రీకాంత్, కిషోర్, తిరుమల్, శ్రీను, సాగర్, చింటూ, ఉదయ్, పొనగంటి కుమార్, సురేష్, మల్లేష్, అరుణ్, బోండాల శ్రీను, రామలక్ష్మి, మౌనిక, అరుణ, పద్మ తదితరులున్నారు. అనంతరం 300 మంది యువకులు పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాను వదిలి పెట్టేది లేదు

**- బాధితులకు డబ్బులు వాపస్ చెల్లించాల్సిందే, దళారులకు శిక్ష తప్పదు**
**- ఆర్ఎఫ్‌సిఎల్‌ను తెరిపించింది కాంగ్రెస్ పార్టీ... ఉద్యోగాలు అమ్ముకున్నది స్థానిక ఎమ్మెల్యే**
**- లక్ష్మీపూర్ గేట్‌లో మీటింగ్, అత్యధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, బాధితులు**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో జరిగిన జాబ్స్ మాఫియా చేసిన అవినీతి పరులకు సరైన గుణపాఠం చెప్పి తీరుతానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఆదివారం నాడు ఆర్ఎఫ్‌సిఎల్ లక్ష్మిపూర్ గేట్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుదోగ్యులైన విద్యావంతులను మోసం చేసి ఒక్కొక్కరి నుంచి అయిదు నుంచి పది లక్షల రూపాయలు వసూలు చేసిన దళారులను తప్పకుండా చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈదళారులందరూ బిఆర్ఎస్ పార్టీ నాయకులని, వీరందరికి రామగుండం ఎమ్మెల్యే నాయకుడని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమీప బంధువులు, సన్నిహితంగా ఉండే వారు ఈ ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం లక్ష్మిపురం గేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ ఎఫ్‌సిఐ మూతపడితే కాంగ్రెస్ ప్రభుత్వంలో తెరిపించిందని అన్నారు. మన స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే స్థానిక ఎమ్మెల్యే కొంత మంది దళారులను పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఉద్యోగాలు అమ్ముకున్నాడని, అప్పులు చేసి, పుస్తెలు అమ్ముకొని, భూములు అమ్ముకొని డబ్బులు పెడితే ఉద్యోగాలు రాక వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని అన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, పెళ్లి చేసుకునే మహిళలకు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. మీరు ఓట్లు వేయడమే కాకుండా మన ప్రాంతంలో మీకు ఉన్న పరిచయాలతో మాట్లాడి చేతి గుర్తుకు ఓట్లు వేయించాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

## పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మేరకు నిర్వహించాలి

**- కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్ (రిటైర్డ్)**
**- ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా**





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మేరకు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్(రిటైర్డ్),ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రాలు అన్నారు. ఆదివారం రోజున జిల్లాకు చేరుకొని ఐడివోసిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాఎన్నికల అదికారిణి,రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతకుముందు జిల్లా లోని ఎన్నికలకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎపిక్ కార్డుల పంపిణీ,కమ్యూనికేషన్ ప్లాన్,మైక్రో పరిశీలకులు, పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్,ఈవిఎంలు రాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్స్,ఎంసిసి టీమ్,సి విజిల్, ఫిర్యాదులు, జిల్లా గ్రీవెన్స్ సెల్,తదితర అంశాలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూంను వారు సందర్శించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్‌రంజన్ మీనా, హెచ్. బసవరాజేంద్ర,పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, రిటర్నింగ్, అధికారులు నరసింహమూర్తి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 29వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా చూడాలి

మెదటి పేజి తరువాయి...

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ఓటర్లందరికి ఓటరు సమాచారం స్లిప్‌లను పంపిణీ చేయడం పూర్తయిందన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియను త్వరిగతిన పూర్తి చేయాలని, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, వేములవాడ ప్రభుత్వ హైస్కూల్‌లో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయలన్నారు. అలాగే బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్‌కు, రిసెప్షన్‌కు ఏర్పాట్లు చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధుసూదన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ బి గంగయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిడబ్ల్యూఓ లక్ష్మిరాజం, డిపిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

